RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 160 పేజీలు: 08 మంగళవారం25నవంబర్ 2025

## పుచ్చెలు లేచిపోతాయి జాగ్రత్త....

### నిరంజన్ రెడ్డిపై మండిపడ్డ కవిత



ప్రజా గొంతుక డెస్క్ పుచ్చువంకాయ, సచ్చు వంకాయ అని నిరంజన్ రెడ్డి మాట్లాడుతున్నారట.. ఇన్నాళ్లు మీ వయసుకు గౌరవించాను. ఇంకో సారి నాపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పుచ్చ లేచిపోతుందని ఘాటుగా హెచ్చరించారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, అక్రమాల వల్ల వనపర్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని నిరంజన్ రెడ్డి అవినీతి గురించి కేసీఆర్ కు తెలియదా? లేదా ఈ అవినీతి కేసీఆర్ వరకు వెళ్లకుండా హరీశ్ రావు కాపాడారా అని నిలదీశారు.



## మూడు రోజుల్లో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్

ప్రజా గొంతుక డెస్క్ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రెండు రోజుల్లో వస్తుందని సీఎం రేవంత్ కొడంగల్ లో ప్రకటించారు.. స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొంటూ, ప్రజలకు ముఖ్యమైన పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలని, అభివృద్ధికి మద్దతుగా నిలిచే అభ్యర్థులను మాత్రమే సర్పంచులుగా ఎన్నుకోవాలని కోరారు. అభివృద్ధిని అడ్డుకునే ఆలోచనలు ఉన్నవారిని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసేవారిని ఎన్నుకోవద్దని ప్రజలకు స్పష్టం చేశారు.

## మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి...

ప్రజా గొంతుక డెస్క్ ఆడబిడ్డల ఆత్మగౌరవంతో బతికేలా ఉండాలని తమ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. ప్రతి పేద తల్లి కళ్లల్లో ఆనందం చూడాలని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. అదానీ, అంబానీలతో పోటీ పడేలా సోలార్ ప్లాంట్స్ నిర్వహణను మహిళలకు అప్పగించామని వివరించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామని వివరించారు.హైటెక్ సిటీ శిల్పారామంలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు స్టాల్స్ సైతం ఏర్పాటు చేశామని వివరించారు. ఆడబిడ్డలు తయారు చేసిన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు. మీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంచి చదువు అందించడం ఒక్కటే మార్గమని సూచించారు. మీ పిల్లలు గొప్పగా చదువుకుంటేనే మీ జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.







## పేదలు చావాల్సిందేనా?

ప్రజా గొంతుక డెస్క్ సర్కార్ ఆసుపత్రులకు వచ్చే వాళ్లంతా పేద, మధ్య తరగతి ప్రజలేనని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ట్రీట్ మెంట్ చేసుకోలేని వాళ్లేనన్నారు. అలాంటి పేదలు ఆసుపత్రికి వస్తే సూది మందుతోపాటు కనీస సౌకర్యాల్లేక పోతే పేదల పరిస్థితి ఏంది? చావాల్సిందేనా?” అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.

## ఫ్యామిలీ మొత్తానికి ఒకటే కొత్త గుర్తింపు కార్డు



ప్రజా గొంతుక డెస్క్ ఫ్యామిలీకి ఒకటే కార్డ్ తీసుకురావాలని భావిస్తున్నారు. ఏపీ రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం25నవంబర్ 2025

## శివాలయం పరమ శివుడిని దర్శించుకున్న హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్...

తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:24



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హజారిగూడెం గ్రామ శివాలయం సందర్శించి పరమ శివుడిని దర్శనంచేసుకున్న హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మరియుమార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కోట నాగిరెడ్డి,పి ఏ సి ఎస్ డైరెక్టర్ గుంటక ధనలక్ష్మి ,మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి , సురాకారపు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలోఆడ బిడ్డలకే ప్రాధాన్యం...

నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం
నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:24నల్గొండ జిల్లా



నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం ముప్పారం గ్రామములో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యంనిడమనూర్ మండలం ముప్పరం గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పీ టి సి రామేశ్వరి మట్టారెడ్డి, ముంగి శివమారయ్య, నార్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, మేరెడ్డి వెంకట్ రమణ కంచి రవి, కోట్ల సైదులు,ఆలంపల్లి కృష్ణ, ఆలంపల్లి ప్రసాద్,లక్ష్మీనారాయణ, గొంగడి శ్రీను, యాదగిరి,కాంచి సైదయ్య, కాంచి శ్రీను,సంఘ బంధం ఆఫీసర్స్,సంఘ బంధం లీడర్స్ గ్రామ మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నేడు15వ విడత సామాజిక తనిఖీప్రజావేదిక

వలిగొండ నవంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి విలేకరులకు తెలిపారు సామాజిక తనిఖీ వివరాలను గ్రామాల వారిగా ప్రజావేదికలో చదివి వినిపించడం జరుగుతుందన్నారు



## శంషాబాద్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

కాంగ్రెస్ ప్రభుత్వ మహిళా సంక్షేమ దృక్పథానికి ఈ కార్యక్రమం నిదర్శనంబతుకమ్మ చీరలు%-%ఇందిరమ్మ చీరలు పోల్చితే తేడా పెద్దదే ు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్శంషాబాద్, నవంబర్ 24 (ప్రజా గొంతుక) శంషాబాద్ మండలంలోని ఏండిఓ కార్యాలయంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ"గత ప్రభుత్వ హయాంలో నాసిరకం బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మహిళల ఓట్లను దోచుకున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చిత్తశుద్ధితో, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలను నాణ్యమైన వస్త్రాలతో అందిస్తున్నారు. మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిజమైన అభిరుచి, నిబద్ధత ఇదే" అన్నారు.ప్రతి గ్రామంలోని మహిళా సంఘాలకు, ప్రతి అర్హ మహిళకు ఎలాంటి వివక్ష లేకుండా చీరలు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు.తదుపరి ఏండిఓ మున్ని, ఏపీఎం కొండయ్య, డ్వాక్రా మహిళా సంఘాల మండల అధ్యక్ష%-%కార్యదర్శులతో కలిసి ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామాల వారీగా మహిళా సమాఖ్యలకు చీరలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.కార్యక్రమంలో ప్రముఖ నాయకులు కకోడిగంటి చంద్ర రెడ్డి, మోహన్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగొని శ్రీకాంత్ గౌడ్, దండు ఇస్తారి, నీళ్ళ శ్రీధర్ గౌడ్, రమేష్ యాదవ్, యాదగిరి రెడ్డి, రవీందర్ నాయక్, కోటేశ్వర్ గౌడ్, ఫక్రుద్దీన్, బొద్దం శ్రీశైలం, మురళీ గౌడ్, జుర్కి రమేష్, కృష్ణ, దిద్యాల అశోక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం.బడా కార్పోరేట్ శక్తులకు.





కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలి. ఏఐటీయూసీ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం కాసిపేట రెండువగనిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు వ్యతిరేక కొత్త చట్టాలకు నిరసన కార్యక్రమం చేసినారు అనంతరం ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ ఫిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల ప్రయోజనాలకు నష్టం కలిగించగల మార్గదర్శకాలు ఉన్న నూతన కార్మిక కోడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయడానికి అంగీకరించేది లేదని మైన్స్ చట్టం, ఇతర ఉద్యోగ సంక్షేమ చట్టాలలో ఉన్న రక్షణలను పూర్తిగా కొనసాగించడానికి గతం నుంచి కొన సాగుతున్న చట్టాలను యధావిదంగా కొనసాగించాలికొత్త కోడ్లు కార్మిక వర్గ ప్రయోజనాల కోసమే ప్రతిపాదిస్తున్నట్లయితే భారత ప్రభుత్వం దేశంలోని ప్రధాన కార్మిక సంఘాలతో చర్చించి వాటి ఆమోదం మేరకే మార్పులు చేయాలి. కానీ ఏకపక్షంగా పరిశ్రమల అధిపతులకు పెట్టుబడుదారులకు దాసోహం గా ఉన్న నూతన కోడ్లను అంగీకరించేది లేదు అని శాశ్వత, టెంపరరీ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ తదితర ఏ ఉద్యోగికి వేతనాలు, అలవెన్సులు, భద్రతా రక్షణలు లేదా అలాంటప్పుడు సంక్షేమ ప్రయోజనాల్లో తగ్గింపు ఉండదని స్పష్టమైన హామీ నూతన లేబర్ కోడ్ లలో లేని కారణంగా భారత కార్మిక వర్గం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అందువల్ల, నూతన కార్మిక కోడ్లు సింగరేణి ఉద్యోగులపై మాత్రమే కాక దేశంలోని అన్ని వర్గాల కార్మికులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపే అవకాశమున్న కారణంగా ఈ కోడ్ అమలును తిరస్కరిస్తూ ఉద్యోగుల ప్రయోజనాలను రక్షించేందుకు గత 29 కార్మిక చట్టాల అమలుకు తగిన చర్యలు తీసుకుంటారని. లేని పక్షంలో కార్మిక వర్గ ప్రయోజనాల సంరక్షణ కోసం కార్మిక సంఘ ప్రతిఘటనను యాజమాన్యాలు ప్రభుత్వాలు ఎదుర్కోక తప్పదని విజ్ఞప్తి చేస్తున్నాము అనీ వారు అన్నారు.జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో రేపు 25/11/25 అన్ని గనుల డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం జరుగుతుంది 26/11/25 నాడు సాయంత్రం 4 గంటలకు జేఏసీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో ధర్నా కార్యక్రమం నిర్వహించి మెమోరాండం ఇవ్వడం జరుగుతుంది.. అనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ ఎండి అక్బర్ ఆలీ, పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి నరసయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బదుల వెంకటేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు కృష్ణ చారి,రాజ్ కుమార్, ఏరియా నాయకులు సురమల్ల వినయ్ కుమార్ కమిటీ సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, రాజ కొమురయ్య, నీలయ్య, సాగర్, రాయలింగు, తిరుపతి, నరేందర్, అంజద్ ఖాన్, కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు..

## ఎలాంటి ఆంక్షలు లేకుండా 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలి - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 24 నవంబర్ 2025.మేనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వము ఇందిరమ్మ పేరు మీద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేస్తున్నది, ఇది కేవలం మహిళ స్వయం సహాయక గ్రూపులలో సభ్యులుగా ఉన్న మహిళలకు మాత్రమే చీరలు అందిస్తున్నది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన మహిళకు ఆంక్షలు లేకుండా ప్రతి సంవత్సరము బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టింది.కాంగ్రెస్ ప్రభుత్వము అనేక ఆంక్షలతో మహిళల అందరికీ చీరలు ఇవ్వడం లేదు, రెండుసార్లు మహిళలకు బతుకమ్మ పండుగకు ఇవ్వాల్సిన చీరలు కూడా ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో మహిళలకు మహాలక్ష్మి పథకం పేరు మీద అనేక రకాలైన హామీలు ఇచ్చింది ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తామని, ప్రతి విద్యార్థినికి స్కూటీ ఇస్తామని చెప్పి మహిళల చేత ఎన్నికలలో ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు పూర్తి అయిన మహిళలకు ఇచ్చిన హామీని ఒకటి కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదు.కుటుంబంలో ఇద్దరికీ అవ్వ ,తాతలకు మరియు అత్త, కోడలుకు ఇలా ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి 2500 పెన్షన్ తోపాటు వృద్ధులకు 4వేల పెన్షన్ ఇస్తానని బూటకపు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మి పథకంలో 1 లక్ష రూపాయల తోపాటు తులం బంగారం ఇస్తామని కూడా హామీ ఇచ్చింది . కేవలం కొన్ని హామీలు మాత్రమే నెరవేర్చి చేతులు దులుపుకుంటుంది.మహిళలకు మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలంతా కలిసి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కోరారు.



## న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదుల ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ను కలిసి పెద్దపల్లి జిల్లా కోర్టు సముదాయమును పెద్దపల్లి లోనే ఏర్పాటు చేయాలంటూ విన్నవించగా, విజ్ఞప్తిని ఎమ్మెల్యే సమ్మతించకపోగా, న్యాయవాదుల పట్ల దురుసుగా, అవమానకరంగా ప్రవర్తిస్తూ, బయటకు వెళ్లిపోవాలని దురుసుగా ఆదేశించిన ఘటన జరిగిందని,ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ పిలుపుమేరకు సోమవారం రోజున సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సుల్తానాబాద్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, కార్యదర్శి భూమయ్య, మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, ఆవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, రుద్రారపు నరసయ్య, మల్యాల కరుణాకర్, గుడ్ల వెంకటేష్, ఆవుల శివకృష్ణ, రవి కిరణ్, పృథ్వి కృష్ణ, యుగేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, స్నేహ, ఇతర న్యాయవాదులు ,తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల ప్రాంత గౌరవం: గ్రాండ్ స్లామ్ అవార్డు అందుకున్న ఇన్సూరెన్స్ నిపుణులు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఇన్స్యూరెన్స్ రంగంలో అత్యున్నత ప్రతిష్ఠ కలిగిన గ్రాండ్ స్లామ్ అవార్డు (2024%-%25) కు నల్లమలప్రాంతానికి చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన ఇన్స్యూరెన్స్ నిపుణులు ఎడ్మా శ్రీను యాదవ్, కర్నాటి శ్రీనివాసులు ఎంపిక కావడం ప్రస్తుతానికి రాష్ట్రంలో సంచలనంగా మారింది. నల్లమల అటవీ ప్రాంతంలోని ఉమ్మడి పల్లె పదర మండల కేంద్రం నుంచి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడం స్థానికులకు గర్వకారణంగా మారింది.సిడ్నీ వేదికగా ఘనంగా అవార్డుల ప్రదానం ఈ అవార్డుల ప్రదానోత్సవం సోమవారం ఆస్ట్రేలియాలోని ప్రముఖ నగరం సిడ్నీ లో జూదులైన కార్యక్రమంగా జరిగింది. ప్రపంచ క్రీడా రంగంలో విశేష గుర్తింపు పొందిన ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ స్టీవ్ వా ఈ గ్రాండ్ స్లామ్ అవార్డులను స్వయంగా అందజేయడం కార్యక్రమానికి మరింత ప్రతిష్ఠను తీసుకువచ్చింది. దేశంలోని ప్రముఖ ఇన్స్యూరెన్స్ సంస్థల అత్యుత్తమ ప్రదర్శన చేసిన నిపుణులకే ఈ అవార్డు దక్కుతుందన్న విషయంలో ఎటువంటి సందేహం లేదు."నల్లమలలో పుట్టి దేశంలోనే మొదటి స్థానం %-% ఇది మా గౌరవం"అవార్డు అందుకున్న అనంతరం ఎడ్మా శ్రీను యాదవ్, కర్నాటి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు:"నల్లమల మారుమూల ప్రాంతంలో పుట్టి పెరిగిన మేము ఇన్స్యూరెన్స్ రంగంలో జాతీయస్థాయిలో మొదటి స్థానం సాధించటం మా జీవితంలో విశేషమైన గర్వకారణం. ఈ అవార్డు మా కుటుంబం, మా తల్లిదండ్రులు, మాకు తోడ్పడిన ప్రతి ఒక్కరి ఆశీర్వాదాల ఫలం" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.ఇక తమ విజయానికి ముఖ్య కారణంగా నిలిచిన బ్రాంచ్ మేనేజర్ విద్యా శ్రీ, పార్టనర్ చానల్ సభ్యులు, అడ్వైసర్లు, సంస్థ అధికారులు, కార్యాలయ సిబ్బంది %-% అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "నమ్మకం, కష్టపాటు, ప్రజలకు మంచి సేవ చేయాలనే తపన మాకు ఈరోజు ఈ గుర్తింపు తీసుకువచ్చింది" అని వారు చెప్పారు.స్థానికుల్లో సంబరాలుగ్రాండ్ స్లామ్ అవార్డు లభించిందన్న వార్త తెలిసిన వెంటనే పదర మండల కేంద్రం, పరిసర గ్రామాల్లో సంబరాలు మొదలయ్యాయి. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక యువతకు ఇది ప్రేరణగా నిలుస్తుందని పెద్దలు అభిప్రాయపడ్డారు.ప్రతిష్ఠాత్మక వ్యక్తుల హాజరు. సోమవారం సిడ్నీలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టనర్ చానల్ ఇండియా హెడ్ ప్రశాంత్ పైడిశెట్టి, సౌత్ ఇండియా హెడ్ రమేశ్ లంక తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. నల్లమల ప్రాంతం నుంచి ఇలాంటి ప్రఖ్యాత అవార్డులు అందుకోవడం ఇన్స్యూరెన్స్ రంగంలో అభివృద్ధి చెందుతున్న ప్రతిభకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జీవో నంబర్ 46 పత్రాలను తగలబెట్టిన బీసీ జేఏసీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల పట్టణం సోమవారం బీసీ మహిళా జేఏసీ కన్వీనర్ అడ్వకేట్ పేరా%శీ% అలేఖ్య బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తా అని కాంగ్రెస్ పార్టీ, జీవో నెంబర్ 46 జారీ చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ ప్రజలను రాజకీయంగా అణిచివేయాలని చేస్తున్న కాంగ్రెస్ ఆదేశాలకు నిరసన గా జీవో నంబర్ 46 పత్రాలను మార్కెట్ చౌరస్తాలో తగలబెట్టినారు ఈ సందర్భంగా బీసీ మహిళా జేఏసీ జిల్లా కన్వీనర్ అలేఖ్య , బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ ప్రజలకి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని కుంటి సాకులు చెబుతూ, కేంద్ర మీద పోరాటం చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 ఇస్తూ పాత రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పడం అంటే బీసీ ప్రజలను వంచించి మోసం చేయడమే అని ఈ సందర్భంగా అన్నారు, మన జిల్లాలో 300 స్థానాలు స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ఉంటే కేవలం 9 స్థానాలు బీసీలకు కేటాయించడం జరిగింది పాత రిజర్వేషన్ల ప్రకారం అయినా 22% బీసీలకు 33 సీట్లు దక్కాలి కానీ 9 సీట్లే ఏ రకంగా బీసీ ప్రజలకు రిజర్వేషన్ కల్పించిందని కాంగ్రెస్ పార్టీ ని ప్రశ్నిస్తున్నామని నేన్నల,మందమర్రి, భీమవరం,కోటపల్లి మండలంలో మొత్తంగానే ఒక్క సర్పంచ్ సీటు కూడా బీసీ ప్రజలకు కేటాయించకుండా, బీసీ ప్రజలను అవమానించారని, అక్కడ మా బీసీ ప్రజలు లేరా అని మొత్తంగా జనరల్ స్థానాలను పెట్టుతూ అగ్రవర్ణాల అధిపత్యాన్ని కొనసాగించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా బీసీ ప్రజలు ఎక్కడికక్కడ ఉద్యమాలు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగానే జిల్లాలో బీసీ ప్రజలు రాజకీయంగా ఎదగాకుండా చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ప్రజల ఆకాంక్షల కోరిక మేరకు ఈ జీవోను రద్దుచేసి, బీసీ ప్రజలకు దక్కాల్సిన 42% రిజర్వేషన్ను కల్పిస్తూ: స్థానిక సంస్థలు ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో బీసీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకుడు కొండిల్లా శ్రీనివాస్,తులా మధుసూదన్, అడ్వకేట్ నటేశ్వర్ కట్టుకోజు రమణ, యోగానంద, మడ్డి వేణుగోపాల్, బిసి జేఏసీ స్టూడెంట్ నాయకులు పూరీల్ల నితీష్, బీసీ నాయకులు బోయిన హరికృష్ణ, రమేష్ యాదవ్, తాజ్, ప్రవీణ్ శర్మ,విజయ్ తదితరులు పాల్గొన్నారు

# జన హిత ప్రభుత్వం.. మహిళల అభ్యున్నతికి మూడో కన్ను : మంత్రి శ్రీధర్ బాబు

- వడ్డీరహిత రుణాల పంపిణీలో పెద్దపల్లి అగ్రగామి- ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు %-% ప్రజా ప్రభుత్వ హామీప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్లో జరిగిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం విస్తృత పథకాలు అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడాన్ని ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.వడ్డీరహిత రుణాల కోసం 5 ఏళ్లలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటికే 9 కోట్ల రూపాయలు పంపిణీ చేశామని, ఈ సంవత్సరం మరో 10 కోట్లు విడుదల చేయనున్నట్లు చెప్పారు. 2047 తెలంగాణ రైసింగ్ దృష్టిలో మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక పారిశ్రామిక వాడలలో భూముల కేటాయింపును పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.పేద మహిళల కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500 గ్యాస్ సిలిండర్, నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి మహిళకు చీర అందజేస్తామని హామీ ఇచ్చారు.రైతుల సంక్షేమం దృష్ట్యా పంట రుణ మాఫీ, ఎకరానికి ?12,000 పెట్టుబడి సాయం, సన్న వడ్లకు క్వింటాల్కు ?500 బోనస్ అమలులో ఉన్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితి ?10 లక్షలకు పెంచి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి భారీ చర్యలు చేపట్టినట్టు వివరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మొదటి విడతలో 18 ఏళ్లు నిండిన గ్రామీణ మహిళలకు లక్షా 20 వేల చీరలు పంపిణీ చేస్తున్నామని, ప్రతీ చీర అందజేత యాప్లో నమోదు చేయాలని సూచించారు.ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాసిరకం చీరలు పంపిణీ చేసిన గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన చీరలు, వడ్డీరహిత రుణాలు, ప్రమాద %ఢ% జీవ బీమా వంటి పథకాల ద్వారా మహిళలకు తోడ్పడుతోందన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,, మహిళా సంఘాల ఆధ్వర్యంలో చిన్న, కుటీర పరిశ్రమలు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ.గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్,ఎంపిడిఓ,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వలిగొండ నవంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి ఆధ్వర్యంలో మొగిలిపాక చిన్న ఎల్ల స్వామికి44 వేల రూపాయల చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో సీనియర్నాయకులుజిచెరుకు శివయ్య మాజీ సర్పంచ్ మొగిలి పాక నరసింహ మాజీ సర్పంచ్ స్వామి ఈతపరాములు పెద్ద ఎల్ల స్వామి బాలకృష్ణ అశోకు శంకరయ్య మల్లేశం గంగయ్య సత్యనారాయణ బాల్ నరసింహ రమేష్ జమ్మయ్య లక్ష్మయ్య ఐలయ్య స్వామి ఉప్పలయ్య లక్ష్మీనారాయణ జంగారెడ్డి మల్లేశం నరసింహకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రహదారిపై బి.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం దుమ్ముగూడెం ఏజెన్సీ ప్రాంతాన్ని కుదిపేస్తున్న ఇసుక దోపిడీ పై బీఆర్ఎస్ బిగ్ వార్నింగ్ ఇచ్చింది. అబద్ధపు పై వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా పక్కనపెట్టిందని, ఏజెన్సీల్లో నిధుల ప్రవాహం ఒక్కసారిగా ఆగిపోయిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తీవ్రంగా విమర్శించారు. రోజుకి వందల లారీలతో కోట్ల రూపాయల విలువైన ఇసుకను దోచుకుంటూ ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైనా ప్రభుత్వం,మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కనీసం పట్టించుకోవడం లేదని రేగా అన్నారు. ఆయన పిలుపు మేరకు సోమవారం పర్ణశాల వద్ద ఇసుక లారీలను నిలిపివేసి భారీ ధర్నా నిర్వహించారు.వాహనాలకు ఎటువంటి ఇబ్బంది.కలగకుండా లారీలను మాత్రమే ఆపి నిరసన తెలిపారు. ధర్నాలో పాల్గొన్న రేగా కాంతారావు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రజల ఆరోగ్యం, భద్రత, జీవన ప్రమాణాలన్నీ ఇసుక మాఫియా లాభాలకు బలి అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధ్వంసమైన రహదారుల వల్ల రోజూ జరిగే ప్రమాదాల్లో ప్రజలు చనిపోతున్నా పాలకులకేమీ కనికరం లేదన్నారు. అబద్ధపు వాగ్దానాలతో గద్దె ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి అనే మాటే మరిచిపోయిందని, నిధుల ప్రవాహం ఒక్కసారిగా ఆగిపోయిందని ఆరోపించారు.గత బీఆర్ఎస్ పాలనలో ఏజెన్సీ ప్రాంతాలకు నిధులు వరదలా వచ్చేవని, ఇప్పుడు అభివృద్ధికి అడ్రెస్ కూడా లేకుండా పోయిందని విమర్శించారు. అలాగే పార్టీ మార్చి ప్రజలకు దూరంగా వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలు వ్యక్తిగత లాభాల కోసం మాత్రమే చూడకుండాపనిచేస్తున్నాడని రేగా ఆరోపించారు. రోడ్ల దుస్థితి, గ్రామాల సమస్యలు, ఇసుక లారీల దోపిడీ ఏ విషయంలోనూ స్పందించని ఎమ్మెల్యే ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో తప్పకుండా బుద్ధి చెప్తారనివ్యాఖ్యానించారు.ప్రధాన రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందన్నారు. అవసరమైతే వేలాది మందితో మరింత భారీ నిరసనలు, దిగ్బంధాలు చేస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని కాంతారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మానే రామకృష్ణ, సాగి శ్రీనివాసరాజు, కణితి రాముడు, దొడ్డి తాతారావు, ఎండి జానీ పాషా, ఐనవోలు పవన్ కుమార్, రేపక పూర్ణచందర్ రావు, రేసు లక్ష్మీ, జోగా వెంకటరమణ, కొత్తూరు సీతారామారావు, బొల్లి వెంకట్రావు, భూక్యా చందు, సోడి జ్యోతి, మధుకూరి కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ కార్మికులకు భద్రతా వరాలు ఈ-శ్రమ్ నమోదు

# తప్పనిసరి: అదనపు కలెక్టర్ వేణు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఈ-శ్రమ్ పోర్టల్లో నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే వివిధ సామాజిక భద్రత పథకాలను సులభంగా పొందవచ్చని అదనపు కలెక్టర్ డి. వేణు అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో తన చాంబర్లో కార్మిక సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సుల పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్లలో భవన, ఇతర నిర్మాణ కార్మికులకు ప్రమాద మరణ ఉపశమనం, సహజ మరణ ఉపశమనం, వైకల్య సహాయం, గ్రూప్ ఇన్సూరెన్స్ వంటి పథకాలపై విస్తృత అవగాహన ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ దశాబ్ద కాల అవగాహన కార్యక్రమంలో కార్మికులు, యజమానులు, కార్మిక సంఘ యూనియన్లకు సంక్షేమ పథకాలు తెలియజేయడం, సభ్యత్వ నమోదు%-%పునరుద్ధరణ, ఫిర్యాదుల స్వీకరణ, ప్రతి డివిజన్లో హెల్ప్డెస్క్ ఏర్పాటు చేపడతామని అన్నారు.నిర్మాణ కార్మికులందరూ ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకొని భద్రతా పథకాలు పొందాలని, త్వరలో వారి సేవల కోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ప్రారంభించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు పెద్దపల్లి%-%9492555258, మంథని%-%9492555248, గోదావరిఖని%-%9492555284 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక అధికారులు, సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# రవీందర్ ఎస్‌డీఈగా బాధ్యతలు స్వీకరణ



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ ఆపరేషన్ %ఢ% మెయింటెనెన్స్ విభాగంలో సబ్ డివిజనల్ ఇంజనీర్గా తౌటం రవీందర్ నియమితులయ్యారు. సోమవారం ఆయన నూతన పదవి బాధ్యతలను స్వీకరించారు.గతంలో రామగుండం మున్సిపల్ పరిధిలో విద్యుత్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్గా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తన సేవలను చాటుకున్న రవీందర్ కి వచ్చిన ఈ ప్రమోషన్పై సహచర సిబ్బంది, స్థానిక ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపిన రవీందర్ మాట్లాడుతూ, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విద్యుత్ నిర్వహణ, ఆపరేషన్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు సమయానుకూల సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి... అదనపు కలెక్టర్ డి.వేణు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలని అర్పించి తెచ్చుకున్న

కార్మికుల చట్టాలనే దుర్వినియోగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/25చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంహక్కులకు భంగం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారుబూర్గంపాడు మండల కేంద్రంలో నవంబర్ 26న నిరసన ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు 29 కార్మిక హక్కుల చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకి ఉరితాడు లాగా మారిందని అన్నారునాలుగు లేబర్ కోడ్ లును రద్దు చేసుకోమని పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నవంబర్ 26న నిరసనలు ఆందోళన చేపట్టడం జరిగింది కార్మిక ల నిరసనలు దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు దిష్టిబొమ్మ దాహనం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా బూర్గంపాడు మండల కేంద్రంలో 26న జరుగుతుందని దీనికి కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలి. మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ మహిళలకు చీకటి రోజులు తెచ్చిందని అందుకు దేశవ్యాప్తంగా 26న నిరసనలు చేయాల్సిన అవసరం వచ్చింది కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్కార్మికుల హక్కులని కాపాడుకోవాలని అదే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కనీసం వేతనం 176 రూపాయలు ఇస్తే చాలని చెబుతున్న దుర్మార్గమైన ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలతోటి కార్మికుల యొక్క పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం కార్మికులపై రైతులపై వ్యవసాయ కార్మికులు ఇతర ప్రజల అందరి పైన ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం25నవంబర్ 2025

## ఆర్థికంగా బలమైన మహిళా కుటుంబాలే బలమైన తెలంగాణ: మంత్రి శ్రీధర్ బాబు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మహిళల ఆర్థిక శక్తీకరణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని రైతు వేదిక వద్ద జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడారు.వయట్రిస్ సౌజన్యంతో 850 కుట్టు మిషన్లు అందుబాటులోకి రావడంతో, డిఆర్డీఏ ఆధ్వర్యంలో మంథని ప్రాంతంలో 21 ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని మంత్రి తెలిపారు. మహిళల ఆదాయం పెంచి వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు.ఈ పథకంలో భాగంగా కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్లు, ఆర్టీసి అద్దె బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు వంటి అనేక వ్యాపార యూనిట్లు మహిళల చేత స్థాపించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ బాధ్యతను కూడా మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా ఉపాధి అవకాశాలు మరింత విస్తరించాయని అన్నారు.మహిళల వ్యాపార విస్తరణకు ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులో ఉంచగా, వేలాది మంది దీనిని సద్వినియోగం చేసుకుని వాణిజ్య కార్యకలాపాల్లో ముందుకు సాగుతున్నారని వివరించారు. మహిళల ఆర్థిక పురోగతికే పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.తరువాత మంత్రి మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 12 లక్షల విలువైన స్కానింగ్ మిషన్, 1.80 లక్షల ఆర్.ఓ ప్లాంట్, ఔట్‌పేషెంట్ రూమ్, 5 లక్షల పేషెంట్ వెయిటింగ్ హాల్, పిల్లల వార్మర్స్, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ఓపీ కౌంటర్, సీసీ కెమెరాలు తదితర సదుపాయాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమారస్వామి, వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో మహిళా విద్య సాధికారత, మాదకద్రవ్యాలు నిషేధం పై వాక్కృత్వం పోటీలు..



బోనకల్ ప్రజా గొంతుక న్యూస్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ జూనియర్ కళాశాల లో వ్యాసరచన మరియు వాకృత్వం పోటీలు విజయవంతం.. ఇంచార్జ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు అధ్యక్షలిమధిర స్వేరోస్ ఆధ్వర్యంలో మహిళా విద్య సాధికారత,మాదకద్రవ్యాలు నిషేధం పై వాకృత్వం పోటీలు.. బోనకల్ జూనియర్ కళాశాల లో వ్యాసరచన మరియు వాకృత్వం పోటీలు విజయవంతం.... ఇంచార్జ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు అధ్యక్షతన...బోనకల్ మండలం జూనియర్ కళాశాలలో స్వేరోస్ ఆధ్వర్యంలో బోనకల్ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు అధ్యక్షతన ప్రజ్ఞ దివాస్ సందర్భంగా వ్యాసరచన మరియు వాకృత్వం పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర అధ్యక్షులు శ్యామ్ సుందర్ ఇమ్మడి శివకృష్ణన్ ఎన్నారై వారి తండ్రి ఇమ్మడి కాశయ్య భార్య ఇమ్మడి రమాదేవి మరియు అంతోటి శివకృష్ణ తండ్రి అంతోటి వెంకటేశ్వర్లు, మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ పాల్గొన్నారు. ఇమ్మడి రమాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధించాలని మంచి ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రులు గర్వపడేలాగా ఉండాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ అధ్యక్షులు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల్లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లారని ఎంతోమంది డాక్టర్లను ఇంజనీర్లుగాను తయారు చేశారని చెప్పారు. క్రమశిక్షణతో కలిగిన విద్యతో ఆకాశమే హద్దుగా ఎదగాలని చెప్పారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రజ్ఞా దివాస్ జరుపుకుంటున్నామని భవిష్యత్తులో కళాశాలలో అనేక పోటీలు స్వేరోస్ నిర్వహిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముఖేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు మాగి ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని మా ఫౌండేషన్ సహకారం కళాశాలకు విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.ఈ పోటీలో విజేతలు బాలికల విభాగం మొదటి బహుమతి జి.దేవి, ద్వితీయ బహుమతి బి. అనిత, తృతీయ బహుమతి ,జి. మనస్విని, బాలులు విభాగంలో ఎస్.యశ్వంత్ బి. హేమంత్, జి జితేందర్ విజేతలకు ఇమ్మడి రమాదేవి, అంతోటి వెంకటేశ్వర్లు, మాగి ముఖేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర స్వేరో అధ్యక్షులు శ్యామ్ సుందర్ అంతోటి వెంకటేశ్వర్లు, ఇమ్మడి రమాదేవి మరియు మాగి ముఖేష్ బోనకల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ జొనాతాన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యు ఎం కృష్ణ, యు డి సి మదర్ సాహెబ్, ఎల్డిసి జస్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓఎస్ అరుణ, విద్యార్థులు మరియు స్వేరోస్ కమిటీ సభ్యులు మాతంగి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.బోనకల్ మండలం జూనియర్ కళాశాలలో స్వేరోస్ ఆధ్వర్యంలో బోనకల్ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు అధ్యక్షతన ప్రజ్ఞ దివాస్ సందర్భంగా వ్యాసరచన మరియు వాకృత్వం పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర అధ్యక్షులు శ్యామ్ సుందర్ ఇమ్మడి శివకృష్ణన్ ఎన్నారై వారి తండ్రి ఇమ్మడి కాశయ్య భార్య ఇమ్మడి రమాదేవి మరియు అంతోటి శివకృష్ణ తండ్రి అంతోటి వెంకటేశ్వర్లు, మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ పాల్గొన్నారు. ఇమ్మడి రమాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధించాలని మంచి ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రులు గర్వపడేలాగా ఉండాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ అధ్యక్షులు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల్లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లారని ఎంతోమంది డాక్టర్లను ఇంజనీర్లుగాను తయారు చేశారని చెప్పారు. క్రమశిక్షణతో కలిగిన విద్యతో ఆకాశమే హద్దుగా ఎదగాలని చెప్పారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రజ్ఞా దివాస్ జరుపుకుంటున్నామని భవిష్యత్తులో కళాశాలలో అనేక పోటీలు స్వేరోస్ నిర్వహిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముఖేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు మాగి ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని మా ఫౌండేషన్ సహకారం కళాశాలకు విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.ఈ పోటీలో విజేతలు బాలికల విభాగం మొదటి బహుమతి జి.దేవి, ద్వితీయ బహుమతి బి. అనిత, తృతీయ బహుమతి ,జి. మనస్విని, బాలులు విభాగంలో ఎస్.యశ్వంత్ బి. హేమంత్, జి జితేందర్ విజేతలకు ఇమ్మడి రమాదేవి, అంతోటి వెంకటేశ్వర్లు, మాగి ముఖేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర స్వేరో అధ్యక్షులు శ్యామ్ సుందర్ అంతోటి వెంకటేశ్వర్లు, ఇమ్మడి రమాదేవి మరియు మాగి ముఖేష్ బోనకల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ జొనాతాన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యు ఎం కృష్ణ, యు డి సి మదర్ సాహెబ్, ఎల్డిసి జస్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓఎస్ అరుణ, విద్యార్థులు మరియు స్వేరోస్ కమిటీ సభ్యులు మాతంగి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా ...మల్లారం స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహణ ...





ఎన్టీఆర్ ను అభినందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ... ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన అద్దంకి ప్రసాద్ శైలజ దంపతులు కుమారుడు చిరంజీవి అద్దంకి ఎన్టీఆర్ 8 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎన్టీఆర్ తల్లిదండ్రులు ప్రసాద్ శైలజా లు పర్యావరణాన్ని పరిరక్షించాలని పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు,కుమారునికి విద్యాబుద్ధులు నేర్పే అధ్యాపకులకు స్వేచ్ఛ వాయువునందించాలన్న సంకల్పంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టారు.అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని రానున్న రోజుల్లో పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు ఒక ప్రకటనలో వెల్లడించారు. అందులో భాగంగానే ఈరోజు పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ఒక గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ తాతయ్య నాయనమ్మ అద్దంకి తిరుమలరావు దేఘార,బాబాయి పిన్నమ్మలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హరిబాబు వెంకటరెడ్డి అనిల్ తోటి విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సహాయ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

## అనసూర్యమ్మకు కి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/25 పినపాక మండలం దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెం నివాసి అయిన యగమాటి అనసూర్యమ్మ(86) ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు.ఈ క్రమంలో సోమవారం ఉదయం 6 గంటలకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెంలో మృతురాలు ఇంటికి వెళ్లి వారి కుమారులైన యగమాటి నారాయణరెడ్డి, యగమాటి వెంకట్ రెడ్డి,యగమాటి సోమిరెడ్డి లను పరామర్శించారు.ఏ కష్టం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని,అన్నివేళల అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం రెడ్డిగూడెం గ్రామస్తులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముచ్చటించారు.స్థానికంగా ఉన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.రెడ్డిగూడెం గ్రామానికి మొట్టమొదటిగా మంచినీటి సౌకర్యం కోసం బావిని మంజూరు చేసింది మీరేనని(ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు),అప్పటినుండి ఇప్పటివరకు కూడా రెడ్డిగూడెం గ్రామానికి మంచినీరు సమృద్ధిగా లభిస్తుందని గ్రామస్తులు గతాన్ని గుర్తుచేసుకున్నారు.అర్హులైన లబ్ధిదారులు అందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ,కొర్స బాలకృష్ణ ,పేరం వెంకటేశ్వర్లు , దాట్ల రాజేష్ రాజు , సురేష్ రాజు ,దుగినేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు యగమాటి సాగర్ రెడ్డి,సుంకరి రమణయ్య, కేశర్జున్ రావు, చంద్రమౌళి,పూజారి నవీన్, బరపాటి శివాజీ,బిళ్ళం సాంబశివరావు ,కేత ప్రసాద్,సున్నం హనుమంత రావు , రెడ్డిగూడెం గ

## చౌటుప్పల్ లోని నాగులకుంటను అభివృద్ధి చేసిన అపర భగీరథుడు భూపాల్ రెడ్డి



బండారు నరసింహ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులుచౌటుపాల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగడపల్లి రోడ్డులో గల నాగులకుంటను అభివృద్ధి చేసిన అపర భగీరథుడని బండారు నరసింహ అన్నారు. చౌటుప్పల సిపిఎం పార్టీ మున్సిపాలిటీ 16వ వార్డు శాఖ ఆధ్వర్యంలో నాగులకుంట వద్ద ఉన్న స్థూపం వద్ద భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గోశిక కరుణాకర్ విచ్చేసి మాట్లాడుతూ అమరజీవి కందాల రంగారెడ్డి మరణాంతరం చౌటుప్పల్ లో సిపిఎం పార్టీ అభివృద్ధికై ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగం చేస్తున్న భూపాల్ రెడ్డి పార్టీ కార్యక్రమాల రిత్యా ఉద్యోగాన్ని వదులుకొని ప్రజాసేవ కోసం సర్పంచ్ గా,ఎంపీటీసీగా పనిచేసి చౌటుప్పల్ గ్రామపంచాయతీని జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ గా అవార్డు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగింది.ఆయన సర్పంచ్గా ఉన్న సమయంలో తంగడిపల్లి రోడ్డులో గల చిన్న కుంటను ఊరికి నీటి కరువు రావడంతో అవసరాల రీత్యా నీటి ఎద్దడిని తీర్చడం జరిగింది.16వ వార్డు కాలనీవాసులు భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది .ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు బత్తుల దాసు,బొడ్డు రాజు గోపగోని లక్ష్మణ్, పుష్కాగుల శ్రీనివాస్,ఉష్కాగుల రమేష్, ఎండి ఖయ్యూం,బత్తుల శంకర్, కల్వకుంట్ల శివ, తూర్పునూరు మల్లేశం, భావనలపల్లి స్వామి,ప్రసాద్, బాబు,జానీ ,యాదయ్య, బత్తుల రమేష్,మల్లేష్,కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నసీఎం రేవంత్ రెడ్డి




ప్రజాగొంతుక/ కేసముద్రం/ నవంబర్/ 24 మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ....మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురలీ నాయక్ అన్నారు.. కేసముద్రం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో కేసముద్రం మండల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురలీ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు మరియు ఆగ్రో రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.సందర్భంగా ఎమ్మెల్యే డా మురలీ నాయక్ గారు మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారాన్నారు. మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. మహిళల సామాజిక–ఆర్థిక శక్తివంతత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం సుసంపన్నమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని తెలిపారు.ఈ చీరల పంపిణీ కేవలం ఒక పథకం మాత్రమే కాదు, మహిళల పట్ల ప్రభుత్వ మనసులోని గౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏవో, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఉమా మురళి నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్

మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్ ప్రజాగొంతుక/ కేసముద్రం /నవంబర్/ 24 ఇటీవలే నూతనంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన గౌరవనీయులు శ్రీమతి డాక్టర్ భూక్యా ఉమా మురళి నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిలు జిలుగుల భాస్కర్ యాదవ్,తోట అఖిల్ పటేల్,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు కోదండ పాణి,కాట్రేవుల హరి కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లేపెల్లి మహేందర్, ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్,యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా అరుణ్,పాల ముకేష్,బానోత్ అభిషేక్,తదితరులు ఉన్నారు....



## చర్ల మండలంలో 5 ఎం.వి.ఏ అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక.చర్ల సబ్ స్టేషన్ లో మరొక 5 ఎం.వి.ఏ అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు పనులు ప్రారంభం.చర్ల సబ్ స్టేషన్ లో ఇప్పటివరకు ఒక 5 ఎం.వి.ఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ఫార్మర్ ఉన్నది ప్రస్తుతం పెరుగుతున్న సర్వీసులు అదనపు లోడులకు అనుగుణంగా ఓల్టేజీ సమస్యలను అధిగమించుటకు చర్ల సబ్ స్టేషన్ లో మరొక 5 ఎం.వి.ఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయుటకుది, 26/11/2025 బుధవారం నుండి - ది,30/11/2025, ఆదివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు, చర్ల సబ్ స్టేషన్ లో గల అన్ని ఫీడర్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది., రైతులకు వ్యవసాయ మోటార్ కరెంటు సాయంత్రం నాలుగు గంటలనుండికలిపిఇవ్వబడును,కావున చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు.సహకరించవలసిందిగాఏ.ఈ డి.వెంకటేశ్వరరావు కోరుచున్నారు.

## పేదలందరికీ పక్క ఇండ్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం .తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గంలోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డులో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,"ప్రజా పాలనలో పేదలందరికీ సురక్షితమైన, గౌరవప్రదమైన గృహాలు అందించడం మా ధ్యేయం. పేదవారికి సొంత ఇంటి కల నిజం చేసినందుకు, నిజంమైన అర్హులైన వారికి చేరడం సంతోషకరం" అని అభిప్రాయపడ్డారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అనేది నిరంతరయంగా జరిగే ప్రోగ్రాం ఈ మూడు సంవత్సరాలలో ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు నిర్మించడం అనేది కాంగ్రెస్ ముఖ్య లక్ష్యం .ఈ కార్యక్రమంలోస్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వజ్రేష్ యాదవ్ లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించి, గృహ ప్రవేశ పూజల్లో పాల్గొని కుటుంబాలకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, 18 వ వార్డ్ మాజీ కార్పొరేటర్ శాలిని శ్రీకాంత్ గౌడ్, వీరాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ రామ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు ,పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన తుంగతుర్తి రవి



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల క్రాంతి కాలనీలో శ్రీ వెంకటేశ్వర దయాగ్నిక్ సెంటర్ యాజమాన్యాలు రాజ్ కుమార్, వెంకటేష్ ఆహ్వానం మేరకు పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్యఅతిథిగా పాల్గొని డయాగ్నటిక్ సెంటర్ ను ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ తుంగతుర్తి రవి చుట్టుపక్కల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో ముఖ్యం. . ఈ దయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా, చౌక ధరల్లో, నమ్మకమైన వైద్య పరీక్షలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, వెంకటేష్,రవి, సందీప్, శ్రీకాంత్ స్థానిక ప్రజలు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/ రిపోర్టర్ నూక రాందాసు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించింది లేదని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పోలీస్ స్టేషన్ ను డీసీపీ భూక్యా రామ్ రెడ్డి సోమవారం రోజున సందర్శించారు. పెద్దపల్లి జోన్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేస్తూ బాధితులకు పోలీసులు పై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఇన్స్పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐ లని అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు.డీసీపీ తో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ భీమేష్, రమేష్, అనూష, ఉన్నారు.



## చిన్న కొండూరు లో ఇందిరమ్మ చీరల పంపిణీ

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ చీరలు స్వయం సంఘాల సభ్యులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్ ప్రధాన కార్యదర్శి తీగుల బాలరాజు మాజీ సర్పంచులు తీగుళ్ల పెంటయ్య, చింతపల్లి వెంకటరెడ్డి, బక్క శ్రీనాథ్ మాజీ మార్కెట్ డైరెక్టర్ బక్క నరసింహ, ఉపసర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు బక్క రామయ్య, పార్టీ సీనియర్ నాయకులు డొప్ప అంజయ్య, ఘర్ష యాదయ్య బక్క స్వామి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బక్కసాయి మరియు మహిళా సంఘాల సిబ్బంది, భాగ్యలత , వసంత గ్రామ మహిళలు మరియు గ్రామపంచాయతీ సెక్రెటరీ తమ్మిడి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణఉద్యమకారులను ఆదుకోవాలి



ప్రొఫెసర్ ఏకు తిరుపతి టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రామిరెడ్డిప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 24)సూర్యాపేట: అమరవీరుల స్మృతి వనాన్ని 100 ఎకరాల్లో ఏర్పాటుచేసి, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రొఫెసర్ ఏకు తిరుపతి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సోమవారం జరిగింది .తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఏడాది 2026 జనవరి 4న సూర్యాపేటలో తెలంగాణ ఉద్యమకారుల భారీ బహిరంగ సభ జరిగేలా తీర్మానం చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని ?250 గజాల స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఉద్యమకారులకు నెలకు 30 వేల గౌరవం వేతనం ఇచ్చి తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరులైన ఆదుకొని కుటుంబాలను 10 లక్షల నగదుతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ పథకాలలో విద్యా, వైద్య రంగాల్లో రెండు శాతం రిజర్వేషన్ కల్పించి జిల్లాలో స్మారక భవనం ఏర్పాటు చేయాలని ఉద్యమకాలకు ప్రమాద భీమ 20 లక్షలు కల్పించాలని తెలంగాణ ఉద్యమ సాధనలో గొంతెత్తి పాడిన కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టి యు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లెపు చంద్రన్నప్రసాద్, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి, టి యు ఎస్ ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం, డేవిడ్ కుమార్, డిటి ఎఫ్ జిల్లా నాయకులు ఉమర్, టిఆర్పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, కార్యదర్శి మీర్ అక్బర్, బిసి జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్ర బోయిన సైదులు, తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేముల యాదగిరి, జై భారత్ రాష్ట్ర అధ్యక్షుడు గుండా వెంకన్న, రైతాంగ సమితి అధ్యక్షుడు నల్లెడ మాధవరెడ్డి, సి.పి.ఐ ఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ, ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్, టియు జెఏసి నాయకులు లక్ష్మీకాంతమ్మ, బకారం లావణ్య, పట్టణ అధ్యక్షుడు కట్టా రాజన్న,ఎస్.కె.యూసుఫ్,సయ్యాద్అవుల అంజయ్య, మ%శీ%ధ కమలాకర్, ఉమా, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీ కొట్టి యువకుడి మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి యువకుడు



మృతి చెందిన సంఘటన దుమ్ముగూడెం మండలం బుర్ర వేముల మూలమలుపు వద్ద సోమవారం జరిగింది. ఈ సంఘటనలో నందులచెలక గ్రామానికి చెందిన సోయం నాగేశ్వరరావు చిన్న కుమారుడైన సోయం రాజు బాబు (25) మృత్యువాత పడ్డాడు.సొంత గ్రామమైన నందులచెలక నుంచి లక్ష్మీనగరంకు వస్తుండగా బుర్ర వేముల గ్రామ శివారులోని మూలమలుపు వద్ద రాజు బాబు నడుపుతున్న బైక్ అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టుకు బలంగా ఢీకొన్నది. ఢీకొన్న వేగం ఎంతో ఎక్కువగా ఉండటంతో రాజు బాబు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న గ్రామస్థులు అతన్ని కాపాడేందుకు ప్రయత్నించినా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న దుమ్ముగూడెం పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ములకపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పున్న కైలాష్ నేత

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ చెల్లెలు బోయ ప్రసన్న శ్రీకాంత్ రిసెప్షన్ కార్యక్రమం దండు మల్కాపురం ఆందోల్ మైసమ్మ గుడి దగ్గర ఆదివారం రోజు పాశం అంజయ్య ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ ( డిసిసి ) జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత హాజరైన నూతన వధూవరులనుఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్, మాజీ సర్పంచ్ ఉదరి నరసింహ,ఉపాధ్యాయులు మేడి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం స్టేట్ కన్వీనర్ తూర్పింటి రవి, బోయ సంపత్, నిరంజన్, అరవింద్, పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం25నవంబర్ 2025

# గోదావరిఖని ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన నూతన డీసీపీ.




ప్రజా గొంతుక న్యూస్/ గోదావరిఖని/రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతా, నేరా నియంత్రణ చర్యలు, ప్రజలతో పోలీసింగ్ పనితీరు, ప్రజా సేవల అమలు విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నూతనంగా నియమితులైన డీసీపీ సోమవారం రోజున ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. సబ్ డివిజన్ పరిధి స్టేషన్ ల వారీగా నేర గణాంకాలు, భద్రత చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 46 జివో కాపీ దగ్ధం



ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 24)సూర్యాపేట:బీసీలకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 46 జివో కాఫీలను దగ్ధం చేసిన -బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు లో ఉన్న పూలే విగ్రహం వద్ద స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు వ్యతిరేకంగా బీసీ రిజర్వేషన్లు తగ్గించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 46 పత్రులను, జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ మాట్లాడుతూ. 60 శాతం ఉన్న బీసీల ను అన్యాయం చేస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకుఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా అధికారంలోకొచ్చి రెండు సంవత్సరాలు కాలయాపన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రాగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి తూతూ మంత్రంగా మేము ఇచ్చినట్టు ఉండాలి, అవి రాకుండా ఉండాలని కుట్రపూరితంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి రాజ్యాంగబద్ధంగా వెళ్లకుండా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేసుకొని గవర్నర్ కు పంపి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించడానికి ఢిల్లీకి అఖిలపక్ష నాయకులను తీసుకెళ్లి ప్రధాని మోడీని ఒప్పించడానికి ఇలాంటి కృషి చేయకుండా ముఖం చాటేసి బీసీలను మోసం చేసినాడు. ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా బీసీ రిజర్వేషన్లను బిల్లుపై ప్రధానమంత్రి దృష్టికి తీసుకురాలేదు. వాళ్ల ఇండియా కూటమి నాయకులతో చర్చించలేదు. మీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చటానికి నీవు కానీ రాహుల్ గాంధీ కానీ చేసిన ప్రయత్నము ఏమీ లేదు. బీసీ జేఏసీ నాయకులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకు వెళ్లడం లేదు అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్న కానీ సమాధానం లేదు బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న 46 జీవో రద్దుచేసి హైకోర్టు తీర్పు వచ్చేవరకు గ్రామపంచాయతీ ఎన్నికలను వాయిదా వేయాలని, అదేవిధంగా ఈ పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లులు ప్రవేశపెట్టడానికి ప్రధానమంత్రి వద్దకు ఇండియా కూటమి వద్దకు అఖిలపక్ష నాయకులను తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలు నుండి నిర్వహించని ఎన్నికలు ఈ నెల రోజులు వాయిదా వేయడానికి పోయేది ఏముంది అని, ప్రశ్నించారు. ఈ 46 జీవో ద్వారా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది 18% కూడా దక్కడం లేదు. 46 జీవో రద్దు చేయకుండా మా పార్టీ పరంగా 42 శాతం ఇస్తామని సాకు చూపించి ఎన్నికలకు పోతామంటే, ఊరుకునేది లేదని అన్నారు. ఈ రిజర్వేషన్లలో బిజెపిని మొదటి ముద్దాయిగా నిలబెట్టేది పోయి, అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకపోకుండా 46 జీవోను తీసుకొచ్చి ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ముద్దాయిగా నిలబడడం జరిగిందన్నారు. 46 జీవో ద్వారా బీసీలకు 18 శాతం కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 46 జీవోను రద్దు చేసే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారా బోయిన వెంకట్ యాదవ్, యాతాకుల రాజయ్య, దాసరి దేవయ్య, బండపల్లి శ్రీనివాస్, చిలివేరు నరసింహారావు, దాసరి వెంకన్న యాదవ్, జంపాల వెంకటేశ్వర్లు, దైద వెంకన్న, కందాల భాస్కర్, పల్సా సైదులు, తన్నీరు వాసుదేవ్, కోడి లింగయ్య యాదవ్, బైరూ విజయకృష్ణ, కటకం రమేష్, జక్కుల రామచందర్ యాదవ్, గన్నోజు భరత్, కోడిదల రాంబాబు, గంగాధర జానకి రాములు, భీమనపల్లి వెంకటేశ్వర్లు, య లగందుల వెంకటేశ్వర్లు, దోరపల్లి రవి, బదుగు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఆడ బిడ్డలకే ప్రాధాన్యం



కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బొంరెడ్డి పల్లి గ్రామంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేశారు. గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లలిత,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నల్లమల మొగులయ్య,ఉపాధ్యక్షులు పుట్టి జంగయ్య,మాజీ సర్పంచ్ వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు





చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుల ఆదేశానుసారం. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ కార్యక్రమాన్ని దండు మల్కాపురం గ్రామంలో మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మరియు మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఎండీ గౌస్ ఖాన్,గ్రామ సెక్రెటరీ పాల్వాయి రమాదేవి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల లీడర్లు గ్రామ ప్రజలు తదితురులు పాల్గొన్నారు

# ఘనంగా కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటి ప్రమాణ స్వీకారం



కుత్బుల్లాపూర్ నవంబర్ 24 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం షాపూర్ నగర్ లోని శుభం బంకెట్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియూడబ్ల్యూజే %-% ఐజేయూ ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ ముఖ్య అతిథిగా హరయ్యారు. నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గోలిపెల్లి దయాకర్ రెడ్డి ని అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ , ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాయిబాబా,రెడ్డెబోయిన మల్లేశ్ యాదవ్ లను , కార్యవర్గ సభ్యులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ... రిపోర్టర్ల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పనిచేస్తుందని అన్నారు. అన్ని కష్ట నష్టాల్లో యూనియన్ ప్రతి ఒక్క రిపోర్టర్ కు అండగా నిలుస్తుందని అన్నారు. అదే సమయంలో ప్రతి జర్నలిస్ట్ కూడా సమాజం పట్ల భాద్యతగా పనిచేయాలని సూచించారు. అతి త్వరలోనే జరల్నిస్టులు శుభవార్త వింటారని తెలిపారు. జర్నలిస్టుల కోసం నిబద్దతతో పనిచేస్తున్న యూనియన్ కేవలం టీయూడబ్ల్యూజే %-% ఐజేయు మాత్రమేనని పునరుద్ఘాటిచారు. విలేఖర్ల పేర్లతో కొంత మంది బెదిరింపులకు పాల్పడుతూ రిపోర్టర్ల వృత్తికి మచ్చ తెస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్వరలోనే రిపోర్టర్లకు జర్నలిస్ట్ హెల్త్ కార్డు ద్వారా అన్ని ప్రైవేటు కార్పోరేట్ హస్పిటల్స్ లో కూడా ఉచితంగా వైద్యం అందబోతుందని తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలిపెల్ల దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 75 మంది సభ్యులుగా ఉన్న ఐజేయు యూనియన్ ప్రస్తుతం 110 మంది సభ్యులతో అతి పెద్ద యూనియన్ గా పటిష్టంగా మారిందన్నారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నిర్మాణం మధ్యలోనే ఆగిందని దానిని అందరి సహయ సహాకారాలతో పూర్తి చేసి ఆతి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ప్రెస్ క్లబ్ నిర్మాణమే కమిటీ ప్రధాన మొదటి ప్రాధాన్య అంశమని అన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ లో రిపోర్టర్లకు పలు సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటామని అన్నారు. మేడ్చల్ %-% మల్కాజ్ గిరి జిల్లా కమీటీ అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అభినందిస్తూ యూనియన్ సభ్యుల కోసం నిరంతర పనిచేస్తున్న సంఘం తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. 70 మంది సభ్యుల నుండి 110 మంది సభ్యులకు పెరగడం అభినందనియని అన్నారు. జిల్లా రిపోర్టర్లకు జిల్లా కమిటీ ఎల్లప్పుడు అండా ఉంటుందని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులకు విరాహత్ ఆలీ చేతులు మీదుగా యూనియన్ సభ్యత్వ కార్డులను అందచేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు విరాహత్ ఆలీని ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. అలాగే అతిధిలుగా హజరైన రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్రాం రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్రాం రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నాగేంద్ర చారి లను కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు జీ సితారామారావు , దేవెందర్ గుప్తా, కల్కిమూర్తి, వి సురేశ్ గౌడ్ , శ్రీధర్ కార్యనిర్వాహక కార్యదర్శులు రణధీర్,శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులు జీ శ్రీనివాస్, ప్రవీణ్,ఎండీ అన్వర్,యెల్లంపల్లి నర్సింహులు,కోశాధికారి శివశర్మ, సంతోష్ యాదవ్, లక్ష్మణ్, లియాఖత్ ఆలీ, గ్రంధాలు, సంతోష్ , నవీన్ రాజు, నాగబాబు,శ్రీనివాస్ సలహాదారులు గుంటూరు శేఖర్,నాగేంద్ర చారి, కే వెంకట్, ముక్కర్ల లాలయ్య, గౌస్ మొయినుద్దిన్, సిరిగిరి శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

# బొల్లినేని గణేష్ ని పరామర్శించారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/25 అశ్వాపురం మండలం లో. గొల్లగూడెం గ్రామంలో మండల బిఆర్ఎస్పార్టీ నాయకులు .మాజీ ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని ఇంటికి వెళ్లి. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ గ్రామమైన ఎవరికి ఏ కష్టం వచ్చినా నిత్యం నేనున్నా అంటూ ముందుకు వచ్చే యువ నాయకుడు అధికారం ఉన్న లేకున్నా ప్రజలతోటే నేను రేగా. పరామర్శించిన....బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అశ్వాపురం మండలం బిఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్. మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి. వెన్న అశోక్ . కంచికట్ల వీరభద్రం. కొల్లు మల్లారెడ్డి. తదితరులు పాల్గొన్నారు



## డిసిసి నూతన అధ్యక్షులు లకావత్ ధన్వంతకి

# శుభాకాంక్షలు తెలిపిన తరిగొప్పుల

## మండల మాజీ అధ్యక్షులు చిలువేరు సంపత్

ప్రజా గొంతుక తరిగొప్పుల మండలం: జనగాం డిసిసి అధ్యక్షురాలుగా నూతనంగా నియామకం అయిన శ్రీమతి లాకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణకి మండల పార్టీ మాజీ అధ్యక్షులు చిలువేరు సంపత్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు వారి నాయకత్వంలో జనగామ జిల్లా నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందబోతుందని పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరూ కృషి చేస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్ రెడ్డి ,మూడవత్ సంపత్ నాయక్, జనగామ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ రెడ్డి, తరిగొప్పుల మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పలుచని రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు థామస్ ,జయరాజు , గాలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి





భువనగిరి నవంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు కాకుండా ఇందిరమ్మ పేరుతో మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అలాగే మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు వలిగొండలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండల కేంద్రంలో సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరాలని అన్నారు తెలంగాణలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీమా నాయక్వలిగొండ తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి ప్రజా ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశత్తు హార్వెస్టర్ దగ్ధం



ప్రజా గొంతుక న్యూస్ సిద్ధిపేట జిల్లా ప్రతినిధి సిద్ధిపేట జిల్లా అక్బర్పేట్ భూంపల్లి మండలం మోతే గ్రామనికి చెందిన సిద్రమైన చంద్రం హార్వెస్టర్ ని వేల్డింగ్ కోసం దుబ్బాక పట్టణానికి తీసుకోని వెళ్ళాడు, అక్కడ వెల్డింగ్ చేస్తుండగా ప్రమాద వశత్తు హార్వెస్టర్ లో తీవ్రంగా మంటలు చెలరేగడంతో అగ్నిమపాక వాహననికి ఫోన్ చేయగా అప్పటికె హార్వెస్టర్ పూర్తిగా దగ్ధం అయింది.హార్వెస్టర్ ఓనర్ చంద్రం కళ్ళముందే ఇలా జరగడంతో తీవ్రంగా కన్నీటిపర్వాంతం అయ్యాడు...

# పుట్టినరోజు సందర్భంగా అన్నవితరణ



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల వంగవీడు వాస్తవ్యులు కుదురు శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వరి కుమార్తె కుదురు సుప్రీత పుట్టినరోజు సందర్భంగా ఈరోజు మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.కుదురు సుప్రీత నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ చదువుల్లో మంచి జ్ఞానంతో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లలు తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.ఈ అన్నవితరణ కార్యక్రమంలో కృష్ణకుమారి పాల్గొన్నారు. శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వరి గారు మీ పాప పుట్టినరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల కేంద్రము, మధిర. 8328226423 9000328300

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం



జగిత్యాల జిల్లా నవంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో అంగన్వాడి 3వ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ సైన్ల రజిత తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రజిత మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందజేస్తామని తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న ఈ సదుపాయాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు ఆకుకూరలు వాటి ప్రాధాన్యత బలమైన ఆహార పోషకాలు విలువల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, తల్లులు,పిల్లలు,అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ చీరల పంపిణీ..





డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు కులకచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి భాస్కర్ గౌడ్,సీసీ వెంకటయ్య,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ ఆనందం,జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి,ప్రధానకార్యదర్శి గోపాల్,గ్రామ అధ్యక్షులు కడుమూరి రాంరెడ్డి,మాజీ వార్డ్ మెంబెర్ మోత్కూర్ వెంకటేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,మిద్యే భీమయ్య, గాదె వెంకటేష్,శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు,గ్రామ సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# ఎన్టీఆర్ విగ్రహం ను ఆవిష్కరించిన. తుమ్మల తుమ్మల నాగేశ్వరావు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కల్లూరు మండలం–దారుక బంజర్ గ్రామం లో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం ను ఆవిష్కరించిన.తుమ్మల తుమ్మల నాగేశ్వరావు,ఎమ్మెల్యే రాగమయి , నందమూరి రామకృష్ణ నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ స్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ను దారుక బంజర్ గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఆవిష్కరించిన. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , మరియు నందమూరిరామకృష్ణ ఈ కార్యక్రమం లో ఖమ్మం తెలుగుదేశం పార్టీపార్లమెంటరీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చౌదరి,రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ మువ్వా.విజయబాబు, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుళ్లూరు. బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ కృష్ణ ప్రసాద్, తెలుగు మహిళా నాయకురాలు, నియోజవర్గంనాయకుడు నారపోగు ప్రసాద్ బాబు,సరికొండ శ్రీనివాస్ రాజు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి బాబుకేతినేని హరీష్, తెలుగు యువత నాయకులు గుమ్మా హరి,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# - నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే.

–గద్వాల నియోజకవర్గం గట్టు మండలం కేంద్రంలో.గద్వాల నియోజకవర్గం గట్టు మండలం కేంద్రంలో నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సత్యనారాయణ స్వామి వారి దర్శించుకుని యజ మానికి హార్థిక శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్ , ఏ బి సి ఎస్ ఛైర్మన్ వెంకటేష్ , మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి నాయకులు రామకృష్ణ రెడ్డి, రాముడు, సంతోష్ , హనుమంతు రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర లో ఏసీబీ వలలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుచాకచక్యంగా వెంటాడి రోడ్డు పై పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ వై.రమేషమధిర:: ఓ భవన కార్మికుడు చనిపోతే అతని పేరు మీద వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష 30 వేల రూపాయల బిల్లు పాస్ చేసేందుకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ రూ 15 వేల లంచం డిమాండ్ చేశాడు. మృతుడి భార్య నుండి ఈరోజు 15 వేల లంచం తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పి వై.రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# గర్భిణీస్త్రీలు మంచి పోషకాహారం తీసుకోవాలి



మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 30 మంది గర్భిణీస్త్రీలకు మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్. ఆంటెనాటల్ చెకప్స్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీస్త్రీలకు ఆరోగ్యం పట్ల పలు సూచనలు చేయడం జరిగింది.ప్రతి రోజు మంచి పోషకవిలువలు ఉన్నటువంటి కారెట్,బీట్రూట్,డ్రై ఫ్రూట్స్,నట్స్ పండ్లు,ఆకుకూరలు ఇలాంటివి తీసుకోవాలని అన్నారు.తద్వారా బిడ్డ బరువు మంచిగా పెరగడం జరుగుతుందిని సూచించడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం మరియు శుక్రవారం ఆంటెనాటల్ చెకప్స్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా వారికి రక్తపరీక్షలు కూడా చేయడం జరుగుతుందని ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సిసి రోడ్లు నిర్మాణం పనులు ప్రారంభం



చౌటుప్పల్:( ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నితీష్ కుమార్ ఆధ్వర్యంలో చిన్ని బాలాజీ ఇంటికాడి నుండి కొండ కిస్తయ్య ఇంటివరకు,గట్టు పెద్ద రామచంద్రం ఇంటి కోమాండ్లపల్లి కౌసల్య ఇంటి వరకు,కరీం ఇంటి నుండి గట్టుముత్తయ్య ఇంటి వరకు సిసి రోడ్లు నిర్మాణం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ పద్మజ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మమైసయ్య శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ దేవాలయ చైర్మన్ పరకాంతం జంగారెడ్డి సురుగు శ్రీనివాస్ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు పన్నాల రాజిరెడ్డి రసాల జంగయ్య బొంగు సాయి డబ్బికారి జ్ఞానేశ్వర్ వడ్డేపల్లి బుచ్చయ్య పెంబల్ల యాదయ్య చీమకండ్ల శ్రీనివాస్ బొమ్మ రాములు పులిగిల్ల రామాచారి చింతల గణేష్ బిట్టు రాము నవీన్ రెడ్డి చింతకింది రమేష్ బొమ్మ బిక్షం తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం : కార్పొరేటర్



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి, కేశవ నగర్ కాలనీలో స్థానిక ప్రజా సమస్యలపై సోమవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వీదుల్లో పర్యటించి అక్కడి సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కాలనీ ప్రజలు కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమ బస్తీల అభివృద్ధికి ఎల్లవేళలా నిధులు అందుబాటులో ఉంచి సహకరిస్తున్న కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ, ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, రాజు, శ్రీను, యాదయ్య, నగేష్, గోవింద్, బాబు, శ్రీశైలం, కేశవ నగర్ అధ్యక్షులు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నరసింహా, యాదయ్య, ప్రధాన కార్యదర్శులు శివ, నాగరాజు, కుమార్, జాయింట్ సెక్రెటరీ గణేష్, వీరేశ్, వెంకటేష్, వంశీధర్, ట్రెజరర్ కర్ణ, హరి బాబు, దేవరాజ్, హనుమంతు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నవీన్, నరసింహా, పవన్, కురుమంతు, నవీన్, శివ, కార్తీక్, తరుణ్, కిట్టు, నరేష్, సురేష్, నరసింహా, కేశవ నగర్ బస్తీ వాసులు, జి.హెచ్.ఎం.సి అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం25నవంబర్ 2025



# మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా రూ.22 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు సోమవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి నీటి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ఈ రోజు ముజాఫర్ అహ్మద్ నగర్, శ్రీరంగాపురం కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం మంచి నీటి కొరత ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు, సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే తన ప్రథమ లక్ష్యం అని, అదేవిధంగా ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్ఛెమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ సునీత, నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దారం గ్రామంలో, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అధికారులు

సత్తుపల్లి. నవంబర్ 24,ప్రజాగొంతుక:రాంబాబు:మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ,మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని, సిద్ధారం కాంగ్రెస్ యువ నాయకులు అన్నారు. సత్తుపల్లి మండల, సిద్దారం గ్రామంలో, మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఎమ్మార్వో పాల్గొన్నారు. ఈ సందర్భంగా. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు మరియు ఆగ్రో రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్,గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారాన్నారు. మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. మహిళల సామాజిక,ఆర్థిక శక్తివంతత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం సుసంపన్నమవుతుందని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని తెలిపారు.ఈ చీరల పంపిణీ కేవలం ఒక పథకం మాత్రమే కాదు, మహిళల,పట్ల ప్రభుత్వ మనసులోని గౌరవానికి ప్రతీక అని, అన్నారు. ఈ కార్యక్రమంలో,మట్టా చెన్నారావు, మరిడి రామారావు, గుత్తా వసంతరావు, వెంపాటి సతీష్.గ్రామ దీపిక సాధు చిట్టెమ్మ, వీఆర్వో పద్మావతి, ఎమ్మార్వో సత్యనారాయణ పంచాయితీ సెక్రటరీ,యాకూబ్ పాషా. ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు. సంధి పాము కుమారి. నక్క నాగమణి నక్క రజిని తడక మూళ్ళ, వెంకటి.గద్దల నిర్మల,సాధు మరియమ్మ,సాదు యశోద, నక్క నాగేశ్వరమ్మ. నల్లంటి మహాలక్ష్మి. నల్లంటి రాంబాబు. శ్రీనివాసరావు,కొండా వినయ్, గద్దల రామకృష్ణ, గోలమూడి మధుబాబు, నక్క ఆదినారాయణ, గోలమూడి కృష్ణయ్య, తోటకూరి లక్ష్మణ్ తాళ్ల రాజేందర్, తోటకూరి లక్ష్మణ్. కొండ నాగమ్మ.ప్రతినిధులు, అధికారులు, మహిళలు. గ్రామ పెద్దలు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## శేరిలింగంపల్లి నియోజకవర్గం కు రూ. 200 కోట్లతో

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రెటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిన నేపథ్యంలో, పాఠశాల నిర్మాణం కోసం అవసరమైన స్థల కేటాయింపుపై ఎమ్మెల్యే గాంధీ కీలక చర్యలు చేపట్టారు. సోమవారం అమీర్‌పేట్ లోని హెచ్‌ఎండిఏ కార్యాలయంలో హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను ఎమ్మెల్యే గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్టు రూపొందించబడింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అవకాశం లభించడం ఎంతో గర్వకారణం అన్నారు. అడగగానే రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన తరఫున, నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో ఆధునిక సదుపాయాలతో, అన్ని హంగులతో కూడిన ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం హెచ్‌ఎండీఏ పరిధిలో సరిపడా స్థలం అత్యవసరమని, ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారిని కోరినట్టు ఆయ తెలిపారు. దీనికి ప్రతిస్పందించిన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించడం హర్షణీయమని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇకపై, నియోజకవర్గ విద్యార్థులు మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందబోతున్నారని అన్నారు. ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాల విద్యను పొందుతారని, ఇది భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు.

# వడ్డెర వృత్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

–గద్వాల జిల్లా వడ్డెర సంఘం సభ్యుడు నరసింహులు



జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణారెడ్డి బంగ్లా కాలనీకి చెందిన జిల్లా వడ్డెర సంఘం సభ్యుడు వడ్డెర నరసింహులు గారు మాట్లాడుతూ.. ప్రభుత్వపరంగా వడ్డెర వృత్తి వారికి అన్ని విధాల ప్రభు త్వం ఆదుకోవాలి అన్నారు. మరియు కొన్ని రాయితీలు,సబ్సిడీలు,బ్యాంక్ లోన్స్, ప్రభుత్వ పథకాల పరంగా వడ్డెర వృత్తుల వారికి మొదటి అవకాశం ఇవ్వాలి. అలాగే వృత్తులను ప్రభుత్వం ఆదుకోకపోతే సాంస్కృతి సంప్రదా యాలకు ఇది విడ్డూరమని ఆయన అన్నారు.వృత్తులు అనేవి అంతరించి పోవడానికి ఈ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం వలన వృత్తులు అంతరించిపోతున్నాయని ఆయన గుర్తు చేశారు. అలాగే వృత్తుల వారికి వృత్తిపని దొరకకుండా పోతుందని ప్రభుత్వానికి ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే ప్రభుత్వం ఆదుకొని వృత్తులను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.



# రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం

ప్రజా గొంతుక నవంబర్ 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండల లో ములకలపల్లి,పూసుగూడెం జగన్నాధపురం రైతు వేదికలలో జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ ఎన్ఎఫ్ఎస్ఎన్ఎఫ్ లో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాసంగి లో రైతులకు రాయితీపై వరి విత్తనాలు అందచేసే కార్యక్రమం మంగళవారం నాడు ప్రారంభిచబోవుచున్నారు.కొత్త విత్తన చట్టం పై అవగాహన కల్పించి మరియు రైతుల నుండి విత్తన చట్టం పై సలహాలు సూచనలు తీసుకోవటం జరుగుతుందని.ఈ రైతు నేస్తం కార్యక్రమానికి మండల రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని.ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలంలోని ములకలపల్లి,పూసగూడెం మరియు జగన్నాధపురం రైతు వేదికలలో నిర్వహించడం జరుగుతుందని ములకలపల్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారి బి అరుణ్ బాబు పత్రిక ప్రకటన ద్వారా మండల రైతులకు తెలియజేయడం జరిగింది.



# విద్యార్థుల కోసం స్టేజీల దగ్గర ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేయాలి.

–బస్సులను ఆపకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు–ప్రజావాణిలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన–బి ఆర్ ఎస్ విరాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య–నడిగడ్డలో రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడం వల్లనే విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు–ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ. జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యార్థులకు ప్రత్యేకమైన బస్సులను నడపాలని అన్నారు.ఒకే నెలలో రెండుసార్లు మున్సిపాలిటీలోని పర్థిపురం దగ్గర విద్యార్థులే స్వచ్ఛందంగా రోడ్డుపైన బైఠాయించడం అంటే ఆర్టీసీ నిర్లక్ష్యం వల్లనే అని అన్నారు.గతంలో కూడా గోన్పాడు దగ్గర పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా రోడ్డుపైన బయటాయించడం జరిగింది . జిల్లాలలో చాలా బస్సులు స్టేజీల దగ్గర విద్యార్థులను చూడగానే బస్సు డ్రైవర్లు కండక్టర్లు ఆపకుండా వెళ్ళిపోతున్నారు. గతంలో కూడా బస్సు డిపో మేనేజర్ గారికి వినతి ఇవ్వడం జరిగింది అయినా స్పందించలేదు. తక్షణమే బస్సు డిపో మేనేజర్ పైన చర్యలు తీసుకొని, ప్రతి స్టేజి దగ్గర విద్యార్థుల కోసం కచ్చితంగా బస్సు నిలుపుదల చేయాలని మరియు విద్యార్థుల కోసం ప్రత్యేకమైన బస్సులుడిమాండ్ చేశారు.నడిగడ్డలో రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడం వల్లనే విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు సరైన సమయానికి పాఠశాలలకు కాలేజీలకు రాలేకపోతున్నారు ఈ కొరతను తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి - మాజీ మంత్రి కొప్పుల






జగిత్యాల జిల్లా నవంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ధర్మపురి నియోజకవర్గ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి, అభ్యర్థుల విజయానికి తీసుకోవాల్సిన చర్యలు చర్చించారు.ముఖ్యమైన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలంటే నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారుపార్టీలోని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని కోరారు.బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి నాయకుడిపైనా ఉందని, ప్రతి గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారుగ్రామపంచాయతీల ఓటర్ల తుది జాబితా విడుదల సమయంలో పొరపాటుగా తొలగించిన ఓట్లను గుర్తించి అధికారులకు తెలిపేలా పార్టీ నాయకులు పనిచేయాలని సూచించారు.ప్రజల్లో బీఆర్ఎస్‌పై నమ్మకం ప్రజల్లో ఇంకా బీఆర్ఎస్‌పై ప్రగాఢమైన నమ్మకం ఉందని, నాయకులు ఇప్పుడు నుండే ప్రజల్లోకి వెళ్ళి మమేకత పెంచుకోవాలని తెలిపారు..అందుకు పార్టీ నాయకులంతా ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా కలిసికట్టుగా నడవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు గడపగడపకు వివరించాలని ఆయన సూచించారు.విభిన్న అంశాలపై దృష్టి కేంద్రం అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచనలిచ్చారుబీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పథకాలు వంటి అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మంత్రి తుమ్మలకు,పుష్పగుచ్ఛం

## అందజేసిన, ఏసిపి, వసుంధర్,సబ్ కలెక్టర్,అజయ్

సత్తుపల్లి నవంబర్ 4 ప్రజా గొంతుకు న్యూస్ :రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసిన,కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్.కల్లూరు ఏసీపీగా నియమితులై చార్జ్ తీసుకున్న ఐపీఎస్ అధికారి వసుంధర యాదవ్.రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సోమవారం ఉదయం మంత్రి తుమ్మలని,కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.మంత్రి తుమ్మలని, ఏసిపి వసుంధర యాదవ్ తో, పాటు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్. కూడా కలిశారు.

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర , ఎస్సీ. ఎస్టీ.సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,లిమహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని ధర్మారం మండల మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో 36 లక్షల తో బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ ద్వారా నడిపిస్తున్నారని మంత్రి తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాలలో లేని మహిళలకు కూడా చీరల పంపిణీ ఉంటుందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య,ఎంపీడీవో ప్రవీణ్ డిప్యూటీ తాసిల్దార్ ఉదయ్ కుమార్, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు,ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఆడబిడ్డలకు ఆత్మీయ కానుక

ప్రజా గొంతుక న్యూస్ తరిగొప్పుల మండలం తరిగొప్పుల మండల పరిధిలో పలు గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ జరిగాయి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పండగ కనకయ్య అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బృంగి శివకుమార్ మాజీ ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి,మూడవత్ సంపత్ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సంపత్ , మండల బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య యాదవ్ , సీనియర్ నాయకులు దామెర లూకా, దామెర థామస్, సుంకరి యాదగిరి,ఆవుల రాములు ఎర్రవల్లి పోశయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# నూతన బస్సు సర్వీస్ ప్రారంభం..




భువనగిరి నవంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామం మాదిరే గోలిగూడెం నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు నూతన బస్సు సేవ ప్రారంభమైంది. గోలిగూడెం ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ సేవను మంజూరు చేయించారు. బస్సు వేళలుమొదట ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి ఉదయం 5:30 కు బయలుదేరి భువనగిరికి ఆరు 15 నిమిషాలకు చేరుకుని గోలిగూడెంకు 7:40కి చేరుతుంది. రెండవ ట్రిప్పులో 9:45 కు బయలుదేరి 11 గంటలకు భువనగిరి చేరుకుని 12 గంటలకు గోలిగూడెం. వస్తుంది. మూడవ ట్రిప్ లో మధ్యాహ్నం 2:20కి బయలుదేరి 3:15కి భువనగిరి చేరుకుని నాలుగు 20 కి గోలిగూడం వరకు వస్తుంది.భువనగిరి పులిగిల్ల గోలిగూడెం మధ్య సరైన ప్రభుత్వ రవాణా లేకపోవడం వల్ల గతంలో ప్రజలు ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలపై ఆధారపడవలసి వచ్చేదన్నారు.ఈ బస్సు సదుపాయాన్ని గ్రామస్థులు తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాసర్ల నరసింహారెడ్డి, కొంతం ఎల్లారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు, కొంతం నర్సిరెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి, కొంతం మధుసుధన్ రెడ్డి, మన్నెం జోగి రెడ్డి, కొలన్ యాదిరెడ్డి, కొంతం రమణారెడ్డి, తుమ్మల నరసింహారెడ్డి, పర్వతం రాజు, నారి కొమురయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా సేవలందిస్తాం సిపిఎం ని ఆదరించండి.




మడుపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి..... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు సిపిఎం పార్టీని రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక బోడేపూడి భవన్ నందు సిపిఎం పార్టీ మధిర రూరల్ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.మధిర మండలంలో పలు గ్రామపంచాయతీ లలో నిస్వార్థంగా ప్రజా పక్షాన పోరాడిన సిపిఎం పార్టీని ఆదరించాలని సర్పంచులుగా ఉపసర్పంచులుగా వార్డు మెంబర్లగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సిపిఎం శ్రేణులు గ్రామాలలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేశారు అని రానున్న కాలంలో నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలంటే సిపిఎం ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇస్తామని చెప్పి ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇండ్లను పక్కదారి పట్టించారని అర్హులైన పేదలకు మొండి చేయి చూపించారని అన్నారు. రైతు రుణమాఫీ పేరుతో రైతులందరికీ రుణమాఫీ చేయకుండా రైతాంగాని మోసం చేశారని అన్నారు. పెన్షన్లు మహిళలకు భరోసా ఇలా అడుగడుగునా సాధారణ ప్రజలకు మొండి చేయి చూపించటం జరిగిందని అన్నారు. కమ్యూనిస్టులు మాత్రమే నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. మధిర మండలంలో కాంగ్రెస్ బిజెపి ఏతర శక్తులతో కలిసి స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలని మెరుగైన ఫలితాలు సాధించాలని సిపిఎం మండల కమిటీ నిర్ణయించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య ఓట్ల శంకర్రావు మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు తేలపోలు రాధాకృష్ణ నాయుడు శ్రీరాములు షేక్ వద్దండు సాహెబ్ బాజినేని వెంకట నరసయ్య ఎస్ కే సైదులు తొర్లికొండ రామకిషోర్ పార్టీ మరియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- నూతనకల్ మండల పరిధిలోని బక్క హేమ్లతండలో సోమవారం హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. పాతులోతు నాగు నాయక్ గంట స్వామి ఇంట్లో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాన్ని గురుస్వామి రమేష్ నాయక్ కరచములచే ప్రత్యేకంగా నిర్వహించారు.పూజా కార్యక్రమానికి ముందు వేద పండితుడు రమేష్ ఆధ్వర్యంలో హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం వేడుకగా నిర్వహించారు. అనంతరం గణపతి, సుబ్రహ్మణ్యస్వామి దేవతల అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత అయ్యప్ప స్వామివారికి పాలు, పండ్లు, పంచామృతాలు, గంధం, విభూది, పసుపు, కుంకుమలతో మహా అభిషేకం నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాలాధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా "అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలి" అని వేద పండితులు రమేష్ శర్మ, రమేష్ గురుస్వామి ఆశీర్వచనాలు అందించారు.పూజా మహోత్సవంలో పాతులోతు వీరన్న నాయక్%-%రాజమ్మ దంపతులు, చంటి%-%స్వాతి దంపతులు, గుగులోతు వస్త్రం నాయక్, మూడ్ శంకర్ స్వామి, పాతులోతు రవి నాయక్, మూడ్ రవి నాయక్, గుగులోతు వీరన్న నాయక్ స్వామి, శ్రీను నాయక్, నాగరాజు నాయక్, రమేష్ నాయక్, వాలు నాయక్, పుల్సింగ్ నాయక్, తుల్చ నాయక్ తదితర గ్రామ ప్రముఖులు, మాలాధారణ స్వాములు మరియు భక్తులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలో సోలార్ ప్రాజెక్టుపనులను

# పరిశీలిస్తున్న బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కృషితో మూడు కోట్ల వ్యాయామంతో ఐకెపి మహిళ,సంఘాలకు మంజూరైన సోలార్ ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరియు, రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి పరిశీలించి త్వరగా గతిన,పనులు పూర్తి చేయాలని సోలార్ ప్రాజెక్టు మేనేజర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి గారు మండల కాంగ్రెస్ నాయకులు మరియు క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి ఏపీఎం హరి నారాయణ సోలార్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ గతదితరులు పాల్గొన్నారు.



## దేశానికి తలమానికం హెవీ వాటర్ ప్లాంట్

# ఆఫ్ సైడ్ ఎమర్జెన్సీ సమావేశం. పాల్గొన్న జిల్లాకలెక్టర్:జితేష్విపాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/24 మండల పరిధిలో గల భారతదేశం రక్షణ కవచం అయినా హెవీ వాటర్ ప్లాంట్ (అణుబాంబు కేంద్రం ) గెస్ట్ హౌస్ నందు సోమవారం నాడుఆఫ్ సైట్ ఎమర్జెన్సీ పై సమావేశం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , హెవీ వాటర్ ప్లాంట్ మన జిల్లాలో ఉండటం మన జిల్లాకు గర్వకారణం అని 1982 లో సైంటిస్టుల ఆరాధ్యం డా. హ్యామి బాబా ఇక్కడ ప్రాంతాన్ని పరిశీలించి ప్లాంట్ కు ప్రణాళిక రూపొందించారు అన్నారు. ఇప్పుడు ఇక్కడ నుండి ప్రపంచ దేశాలకు కూడా న్యూ క్లియర్ ను సరఫరా చేసే స్థాయికి చేరుకున్నామని అన్నారు. ఈ ప్లాంట్ నుండి గ్యాస్ (హెచ్.పి.ఎస్)వెలువడిన దానిని నివారించడానికి మన ప్లాంట్ సైటెంటిస్ల ,ఇంజనీర్ల దగ్గర 1.2.3.4. నాలుగు నిలువరించే మార్గాలు ఉన్నాయని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయపడవలసిన అవసరం లేదని తెలిపారు . అదే విధంగా ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ లో ఉన్న గ్రామాలకు విద్యుత్,వైద్యం,ఆరోగ్యం లాంటి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాంట్ ప్రాపర్టీ కి 5మీటర్లు వరకు బౌండరీ లైన్ ఏర్పడు చేసి దాని వెలుపల ఎటువంటి అక్రమాలు కట్టిన ,వాటి సంబంధించిన వారికి తెలియజేసి చర్యలు తీసుకోవాలని రెవిన్యూ ,పోలీస్ శాఖ వారిని ఆదేశించారు. రాష్ట్ర పతి నుంచి తనకు అవార్డ్ రావటం పట్ల ఆయన ఈ అవార్డు నాకు వచ్చింది కాదు అని గ్రామ అధికారులు గ్రామ పంచాయతీ లో పనిచేసే కార్మికులది అని అన్నారు. పంచాయతీల మల్టిపర్సన్స్ ను మనం గౌరవంగా చూడాలని తెలిపారు. హెవీ వాటర్ పవర్ ?



# ఇందిరమ్మ చీరల పంపిణీ లో కాంగ్రెస్ నాయకుడు రాజేష్

ప్రజా గొంతుక నవంబర్ 25 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండలం జగన్నాధపురం పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురభి రాజేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కోటి మంది మహిళలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందించడం అశ్వారావుపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఇందిరమ్మ చీరల పంపిణీతో పండగ వాతావరణం నెలకొన్నదని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళా సోదరీమణుల కుటుంబ సభ్యులు అన్నదమ్ములు ఇచ్చే సారె తో సమానమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వి ఒ షఫియా,గ్రామస్తులు షేక్ జలీల్ డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో, పాల్గొన్న చైర్మన్ మువ్వావిజయ్ బాబు





సత్తుపల్లి నవంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్: రాంబాబు :అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో, పాల్గొన్న చైర్మన్ మువ్వావిజయ్ బాబుసత్తుపల్లి పట్టణం లో, కల్పతరు రోడ్ నందు కూసంపూడి మధు సుధన్ రావు స్వామి ఇంటి వద్ద స్వాములు అందరు కలిసి నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న, చైర్మన్ మువ్వా విజయబాబు స్వామిఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అభిమానులు,పాల్గొనడం. జరిగినది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం25నవంబర్ 2025

## చామలోని బావిలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మండలంలోని చామలోని భావి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను మాజీ సర్పంచ్ ఎరుకల రేణుశ్రీ రామలింగం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల శంకర్ గౌడ్ సోమవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మల్యాలలో ప్రేమ వివాహ దంపతుల కుటుంబంపై హత్యాయత్నం

ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 24 మల్యాలలో ప్రేమ వివాహం చేసుకున్న అబ్బాయి కుటుంబ సభ్యులపై హత్యాయత మల్యాల మండల కేంద్రంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న పాపానికి అబ్బాయి కుటుంబ సభ్యులపై అమ్మాయి కుటుంబ సభ్యులు పెద్ద కట్టెలతో దాడిచేసి హత్యాయత్నం చేసారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని 27 సంవత్సరాల మేజర్ అబ్బాయి గుంటూరు జిల్లా మాచర్ల గ్రామానికి చెందిన 24 సంవత్సరాల మేజర్ అమ్మాయి గత కొంత కాలంగా ఇరువురు ప్రేమించుకున్నారు.అమ్మాయి తల్లిదండ్రులు వీరి వివాహానికి ఒప్పుకోక పోవడంతో జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదిలో గత వారం రోజుల క్రితం వివాహం చేసుకున్నారు.అనంతరం విషయం తెలిసిన అమ్మాయి తల్లి వారి కుటుంబ సభ్యులు కొంతమంది ఇంటికి వచ్చి గొడవ చేయగా అబ్బాయి తండ్రి కుటుంబ సభ్యులు మల్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్ ఐ సమక్షంలో ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించగా ఎలాగైనా దాడి చేస్తామని కక్షతో చుట్టు ప్రక్కల తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేయడంతో మరో సారి అమ్మాయి తరపున వారి నుండి ప్రాణ భయం ఉందని పోలీస్ స్టేషన్ లో ముత్తు కుటుంబ సభ్యులు ఈ నెల 22న ఫిర్యాదు చేశారు. సైలెంట్ గా అమ్మాయి తరపు వారు సినీ పక్కీలో కార్లలో కొంత మంది వచ్చి సోమవారం అబ్బాయి ఇంటిపై హఠాత్తుగా కట్టెలతో దాడిచేసి మహిళలపై, అబ్బాయితో పాటు అబ్బాయి తండ్రి పై చంపుతామని బెదిరించి దాడి చేసి అమ్మాయిని కొడుతూ లాక్కొని పోయి కారులో తీసుకుని వెళ్ళారు.హఠత్తుగా జరిగిన ఈ ఘటనతో ముత్తు కుటుంబ సభ్యులు దెబ్బలు తాకి బిక్కు బిక్కు మంటూ ఏడుస్తూ పోలీస్ స్టేషన్ కు వెల్లగా వారిని చికిత్స కొరకు జగిత్యాల ప్రభుత్వ హ?

## ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించినూతనడీసీపీ






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతా, నేరా నియంత్రణ చర్యలు, ప్రజలతో పోలీసింగ్ పనితీరు, ప్రజా సేవల అమలు విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నూతనంగా నియమితులైన డీసీపీ సోమవారం ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. సబ్ డివిజన్ పరిధి స్టేషన్ ల వారీగా నేర గణాంకాలు, భద్రత చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం మధిర పిఏసిఎస్ మెప్మా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఏఎంసి సెక్రెటరీ కె చంద్రశేఖర్ తొ కలిసి పరిశీలించినారు.ఈ సందర్భంగా ధాన్యం దిగుబడి ఎలా ఉంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు అలాగే ఐకేపీ సిబ్బంది తొ మాట్లాడుతూ రైతులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చూసించారు. రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని రైతులకు న్యాయమైన మద్దతు ధర సమాయానికి కోనుగోలు,పారదర్శక వ్యవస్థ అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు.ఏ గ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తుందని,సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తుందని చెప్పారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ నాయకులు ఎన్ వంశి ఏఎంసీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## తాళం వేసిన ఇంట్లో చోరీ

ప్రజాగొంతుక/ కేసముద్రం/ నవంబర్ /24 కేసముద్రం మండల పరిధి లోని అమీనాపురం గ్రామంలో నిన్న రాత్రి బట్టు సుధాకర్ %బా/శీ% ఐలయ్య ,35 సం లు మరియు వేలుపు గొండ ఎలియ %బా/శీ% రామయ్య , 48 సం లు అనే ఇద్దరు వ్యక్తుల ఇండ్లలో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి చోరికి పాల్పడినారు , బంగారం, వెండి మరియు నగదు 10000. వేల రూపాయాలు దొంగ తనం చేసారు అని పోయిన ఆభరణాలు మరియు నగదు అన్ని 1,12,000 ( ఒక లక్ష పన్నెండు వేల రూపాయాలు ) ఉంటాయని పిర్యాదుల దరఖాస్తు మేరకు కేసు నామోదు చేసి దర్యాప్తు చెస్తున్నామని కేసముద్రం %బా× ఖ%.క్రాంతికిరణ్ తెలిపారు

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా




శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి చందానగర్ సర్కిల్%-%21 కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ, చందు యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల శ్రమకు తగిన విధంగా వేతనాలు అందకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. కార్మికుల కోసం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీసం ?26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు కార్మికులను మోసగించాయని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా ప్రతి మున్సిపల్ కార్మిక కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు చందు యాదవ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సంవత్సరానికి 15 రోజుల క్యాజువల్ లీవ్, జాతీయ పండుగలకు సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ నాయకులు కొమ్ము పరమేష్, జై శ్రీనివాస్, కొండలయ్య, మహేందర్, అంజి, బిక్షపతి, మధు, బాలకృష్ణ, మొగులమ్మ, ఏకలవ్య, లావణ్య, లతా, జయమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్మికులు చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు వినతి పత్రం సమర్పించారు.

## ఇందిరమ్మ చీరలను అందుకున్న మహిళలు





చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ నితీష్ కుమార్ మరియు మహిళా సంఘం సభ్యుల చేత మహిళ శక్తి చీరలు గ్రామ మహిళలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ పద్మజ శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ చైర్మన్ వరికాంతం జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య సురుగు శ్రీనివాస్ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ పన్నాల రాజిరెడ్డి మహిళా సంఘాలా లీడర్లు మల్కాపురం సుగుణమ్మ గట్టు ప్రియాంక బడుగు లక్ష్మి కొయిగూర లావణ్య ఇందు గౌరీ రసాల జంగయ్య బొంగుసాయి డబ్బికార్ కామేశ్వర్ చీమకండ్ల మైసయ్య ఊదరి రమేష్ చీమకండ్ల శ్రీనివాస్ బొమ్మ రాములు పులిగిల్ల రామాచారి చింతల గణేష్ బిట్టు రాము నవీను చింతపిండి రమేష్

### ప్రజల నమ్మకమే పోలీసులకు బలం

## మర్యాదపూర్వక సేవలు అందించాలి డీసీపీ భూక్యా రామ్ రెడ్డి






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జోన్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా డీసీపీ భూక్యా రామ్ రెడ్డి గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. స్టేషనుకు వచ్చే ప్రతి బాధితునితో మర్యాదపూర్వక వ్యవహరించి, ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకుని, పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెంచేలా పని చేయాలని సూచించారు.తదుపరి స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, పరిధిలో నమోదవుతున్న నేరాల స్వరూపం, మొత్తం సెక్టార్ల విభజన, ప్రతి సెక్టార్‌లో ఎస్‌ఐల పనితీరు, రౌడీ షీటర్లు%-%అనుమానితుల ప్రస్తుత స్థితిపై విపులంగా ఇన్‌స్పెక్టర్, సంబంధిత ఎస్‌ఐలతో సమీక్షించారు.ప్రత్యేకంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల క్రయ%-%విక్రయాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అత్యంత ముఖ్యమని, పట్టణంలో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని డీసీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎం.రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్‌ఐలు భీమేష్, రమేష్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ తల్లాడ ఆధ్వర్యంలో మిట్టపల్లి మరియునూతనకల్ గ్రామాల యందువరి పంట అవశేషాలను తగలబెట్టకుండా రైతులకుఅవగాహన



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావుతల్లాడ మండల రైతులకు తెలియజేయునది ఏమనగా, వరి పంట అవశేషాలను పొలాల్లో తగలబెట్టడం పర్యావరణం, నేల ఆరోగ్యం మరియు ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావాలను కలిగిస్తుంది. పంట కాడలను కాల్చడం వల్ల కలుగు ముఖ్యమైన నష్టాలు క్రింది విధంగా ఉన్నాయి:1. నేల నాణ్యత దెబ్బతినడంపొలాల్లో ఉండే లాభదాయక సూక్ష్మజీవులు, పురుగులు నశించడం వల్ల నేల ఆర్గానిక్ కార్బన్ తగ్గిపోతుంది. ముఖ్యమైన పోషకాలు (%చీూఖ%) ఆవిరైపోవడంతో తదుపరి పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుంది.2. పంట దిగుబడి తగ్గుదలపొలంలో పోషకాలు తగ్గిపోవడం వల్ల రాబోయే పంటల వృద్ధి మందగిస్తుంది. ఇది రైతులకు ఆర్థిక నష్టాలు కలిగిస్తుంది.3. పర్యావరణ కాలుష్యంపంట కాడలను కాల్చడం ద్వారా భారీగా కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై వాయు కాలుష్యం పెరుగుతుంది. ప్రజల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి.4. కీటకాలు, వ్యాధులు పెరుగుదలతగలబెట్టినప్పుడు కొన్ని హానికర కీటకాలు మాత్రమే బతికి, తదుపరి పంటకు నష్టం కలిగించే అవకాశం పెరుగుతుంది. లాభదాయక జీవులు పూర్తిగా నశిస్తాయి.5. అగ్ని ప్రమాదాలుగాలి వేగంగా ఉన్నప్పుడు మంట పొలాలు దాటి ఇళ్లకు, విద్యుత్ స్తంభాలకు వ్యాపించి పెద్ద నష్టాలకు కారణం కావచ్చు.రైతులకు సూచనలుపంట అవశేషాలను తగలబెట్టకుండా క్రింది ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలి:వరి పుల్లును శ్రెడర్ / హ్యాపీ సీడర్ ద్వారా గ్రైండ్ చేసి నేలలో కలపడం.పంట అవశేషాలను కంపోస్ట్ లేదా వెర్మీ కంపోస్ట్ గా తయారు చేయడం.పశువుల ఆహారంగా వినియోగించడం.బయోగ్యాస్ యూనిట్లకు పంపించడం.నేల ఆరోగ్యం మెరుగుపరచడానికి సూక్ష్మజీవ ఆధారిత ఉత్పత్తులు (%దీఆశీ-ణ% మొదలైనవి) ఉపయోగించడం.తగు సూచనలు చేయడం జరిగిందఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి %వీణ%.తాజుద్దీన్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి %=%.త్రివేణి పాల్గొన్నారు



## బీర్ల ఐలయ్య కు శుభాకాంక్షలు తెలిపిన పాశం సంజయ్ బాబు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఆత్మీయ సోదరుడు ఆలేరు శాసనసభ సభ్యులు ప్రభుత్వ విప్.బీర్ల ఐలయ్య నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పాశం సంజయ్ బాబు మరియు భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలమోని శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.



### ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

## ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్

### పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారి ఆదేశానుసారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకగా ఇస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతుందని మహిళా సోదరీమణులందరికీ ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకే స్వయం ఉపాధి అవకాశం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ చాలా మంచి పనులను చేస్తుంది కనుక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధిని కొనసాగించాలని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ గారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, యూత్ ఉపాధ్యక్షులు దుగ్గిదేవర్ రవీంద్ర, కుప్పల నరసింహారావు, %ఎజూ%, మహిళా సోదరీమణులు మల్లవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.బిలి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు వడ్డీలేని రుణాల పెద్ద ఎత్తున పంపిణీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సాధికారతను కేంద్రంగా పెట్టుకుని ప్రజా ప్రభుత్వం చేపట్టిన వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి సీఎస్ కే. రామకృష్ణా రావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా తరఫున కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇందిరమ్మ చీరల పంపిణీ పట్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామానికి చీరలు సమయానికి చేరేలా కృషి చేసిన కలెక్టర్లు మరియు సిబ్బందిని అభినందించారు. మహిళల ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వమే భారీ ఎత్తున వడ్డీలేని రుణాలు అందిస్తోందని, నవంబర్ 25న రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా మరో విడత రుణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. శాసనసభ్యులతో కలెక్టర్లు వెంటనే సమన్వయం చేసుకోవాలని సూచించారు. మహిళా సమాఖ్యలు, గ్రామ-మండల సమాఖ్యలు ఈ కార్యక్రమానికి భారీగా హాజరయ్యేలా ప్రచారం చేయాలని తెలిపారు. వడ్డీలేని రుణాల 3వ విడతగా రూ.304 కోట్ల నిధులు ఈరోజే విడుదల చేసినట్లు వెల్లడించారు. సీఎస్ కే. రామకృష్ణా రావు మాట్లాడుతూరుణాల పంపిణీ పకడ్బందీగా, పారదర్శకంగా జరిగిందనే నమ్మకం మహిళలకు అందేలా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తోందన్న విషయం ప్రతి సంఘ సభ్యురాలికి చేరేలా కలెక్టర్లు అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాక 9,10వ తరగతి విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులు వేయించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. పట్టణాల్లో నిర్మాణం పూర్తైన కానీ పంపిణీ చేయకుండా పెండింగ్‌లో ఉన్న 57 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్ల గురించి మాట్లాడుతూకేంద్రం నుంచి పీఎంఏవై అర్బన్ నిధులు పొందాలంటే లబ్దిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి ఇళ్ల కేటాయింపులు జరగాలని సూచించారు. ఆలస్యం జరిగితే కేంద్ర నిధుల కోత అవకాశం ఉన్నందున నిరుపేదలకు ప్రాధాన్యమిస్తూ ఎంపిక వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ అధికారి కాలిందిని, ఇతర విభాగాధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఉంటే మీ ఇంటికే చీర. 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు అందజేస్తాం: యువ కాంగ్రెస్ నాయకుడు :కొండా,వినయ్ కుమార్:



సత్తుపల్లి నవంబర్ 24, ప్రజా గొంతుకు న్యూస్,:తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ,ముఖ్యంగా ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబనపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి.. 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు ఈ చీరలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. జరిగిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత లక్ష్యంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగి.. 18 ఏళ్లు నిండిన మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరుతో చీరలను పంపిణీ చేస్తామని. మహిళా సంఘంలోని మహిలళే ఇంటికి వచ్చి బొట్టు పెట్టి అందజేస్తారన్నారు. ఆడబిడ్డలకు ఏ కష్టం రానివ్వమని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ కార్యక్రమాలను వేగంగా ప్రారంభించిందని తెలిపారు. మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు.. వారికి పది సంవత్సరాల పాటు వడ్డీలేని రుణాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా.. మహిళా సంఘాలు ఆర్థిక వృద్ధిని సాధించేందుకు వీలుగా పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తున్నామని వివరించారు. ఈ చీరల పంపిణీ అనేది పథకం మాత్రమే కాదని, మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని, వారికి అందించే 'సారె' (బహుమతి)ని సూచిస్తుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి.ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఇదిలా ఉండగా. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు అందిస్తామని ప్రకటించినప్పటికీ.క్షేత్ర స్థాయిలో కొన్ని గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్ల అధికారులు మహిళా సంఘంలో సభ్యత్వం ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తుండటం, రేషన్ కార్డు ఉన్నప్పటికీ సంఘంలో లేని అర్హులైన మహిళలకు చీరలు అందకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు మాత్రం.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ చీరలు పంపిణీ చేయాలని స్పష్టం చేస్తున్నప్పటికీ.పంపిణీ ప్రక్రియలో లోపాల వల్ల కొంతమంది అర్హులకు అన్యాయం జరుగుతోందని ఆయా గ్రామాల మహిళలు తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి.. క్షేత్ర స్థాయిలో పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా.. సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని మహిళా లోకం కోరుతోంది.అన్నారు.

# డి.ఆర్.డి.ఎ ఆధ్వర్యంలో చీరల పంపిణీపాల్గొన్నస్థానికఎమ్మెల్యే తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డి.ఆర్.డి.ఎ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద మహిళలకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ కార్యక్రమంచేయడంఅభినందనియం.మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను అందిస్తుంది. వాటిని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఈసందర్భంగాతెలియజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని స్థానికులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మండల నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆడపడుచులకు చీరలు పంపిణీ



మణుగూరు లోని ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం హాజరైన ఎమ్మెల్యే వెంకటాపురం నవంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల,కేంద్రంలోని ఐసిడిఎస్ బిల్డింగ్ నందు సోమవారం మధ్యాహ్నం భద్రాచల నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మహిళలకు ఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సహకార సంఘం అక్కా చెల్లెళ్లకు రేవంతన్న కానుకగా ఇచ్చిన చీరలు పంపిణీ చేశారు. తదనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళా సంఘాలలోని మహిల సభ్యులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని మహిళల అభివృద్ధికి వారి స్వయం గా వ్యాపారం చేసుకుని వారు అభివృద్ధిలోకి రావాలని ప్రభుత్వం మహిళ స్వయం సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందజేస్తుంది. ఇలా అన్ని రంగాలను మహిళలు రాణించాలని ఆయన ప్రసంగించారు. తదుపరి వేదిక నిలంకరించిన మండల పి ఏ సి చైర్మన్ మోహన్ రావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన చీరలను మహిళలకు రేవంతన్న ప్రభుత్వం అందించింది. గత ప్రభుత్వంలో నాసిరకమైన చీరలు అందించడంతో ప్రజలు వాటిని ఎలుగులకి నరుమాడులకి కట్టేవారు. కానీ మన ప్రభుత్వం నాణ్యమైన చీరలను ఆడపడుచులకు అందించింది. కార్యక్రమాన్ని ముగించుకున్న తర్వాత వెంకటాపురంలోని, మణికాల గ్రామపంచాయతీ, లోని సుడిబాక తోగుబూరు గ్రామంలో భద్రాచలం ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు, గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానీకి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే గారు. వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ గారు, మరియు పిఏసి చైర్మన్ మోహన్ రావు, గారు బ్లాక్ అధ్యక్షులు శివ, గారు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు గారు,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సాయి,గారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళి, ప్రసాదు, మాజీ ప్రజా ప్రతినిధులు గార్లపాటి రవి, పాయం రమణ, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమిలేదు



మనోహర్ రెడ్డి చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) స్థానిక సంస్థల ఎలక్షన్ లో భాగంగా శుభం గార్డెన్లో చౌటుప్పల మండలం సమావేశం కైరంకొండ అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా డా గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జరిగే స్థానిక సంస్థలలో బీజేపీ సర్పంచ్ మరియు వార్డు మెంబెర్స్ 26 గ్రామ పంచాయతీ లో పోటీ చేసి ఎక్కువ గ్రామ పంచాయతీ లను బీజేపీ కైవసం చేసుకుంటున్నది రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు ఆరు గ్యారంటీలు 420 అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. భారతీయ జనతా పార్టీ నాయకులకు ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు ఈ ఎలక్షన్ లో కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి విజయం దిశగా వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్ శాగ చంద్రశేఖర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి పాలకుల జంగయ్య గౌడ్ ఉడుగు యాదయ్య గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్ రమణగోని శంకర్ యాస అశోక్ రెడ్డి కాయితీ రమేష్ గౌడ్ , దుర్గా కృష్ణ పుట్టపర్తిని బాలరత్నం పన్ను శ్రీనివాసరెడ్డి పులిగిల్ల శ్రీనివాస్ చారి సిహెచ్ ఎల్లేష్ తిండు భాస్కర్ కొయ్యడ స్వామి మహేందర్ రెడ్డి తడక శ్రీనివాస్ అంజయ్య నరసింహా మల్లేశం సంజీవ రఘురాం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆడపడుచుల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ చీరల పంపిణీ..



జగిత్యాల జిల్లా నవంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాశ గంగాధర్ వివో ఏ కాశ అంజలి పబ్బ జయపాల ఆధ్యర్యంలో మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబులాపురం లచ్చయ్య గాదె ఆంజనేయులు మాస్కం అంజయ్య ఉస్కే మల్ల సత్తయ్య ఎండి సలహో వెంగల్ దాస్ తిరుపతి చిత్తారి లచ్చిరెడ్డి మరియు గ్రామ సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# గెలుపు ఓటముల తారతమ్యం

## లేకుండా క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలి



మండల విద్యాధికారి గురువారావు చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్)గెలుపు ఓటములతో సంబంధం లేకుండా విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని భవిష్యత్తులో జాతీయస్థాయిలో పాల్గొని రాష్ట్రానికి గుర్తింపు తేవాలని మండల విద్యాశాఖ అధికారి ఎలికట్టే గురువరావు అన్నారు. సోమవారం పంతంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో 69వ పాఠశాల క్రీడా సమైఖ్య భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు రెండవ రోజు విద్యార్థులకు అయన కరచాలనం చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి గుర్తింపు తేవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కందడి దశరథ రెడ్డి, స్థానికప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, రాష్ట్ర కొక్కో అసోసియేషన్ కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, రంగారెడ్డి జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి తోట జయప్రకాష్, సురేందర్ రెడ్డి, క్రీడా పోటీల నిర్వాహకులు పొన్నగాని కృష్ణమూర్తి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్చక,పాచక,పరిచారిక, పోస్టుల కోసం. దరఖాస్తులు ఆహ్వానం:



సత్తుపల్లి నవంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ : రాంబాబు:ఖమ్మం జిల్లా, వేంసూర్ మండలం , కందుకూరు గ్రామములో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఖాళీగా ఉన్న అర్చక,పాచక,పరిచారిక పోస్టుల కోసం వైఖానస ఆగమం వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.నారాయణా చార్యులు సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు అభ్యర్థి వయస్సు 18 సం నుండి 46 సం మధ్య కాలంలో ఉండాలని సూచించారు దరఖాస్తులు చేసుకునేవారు డిసెంబర్ 11వ తారీకు వరకు గడువు ఉన్నదని తెలిపారు.




# స్కూల్ ప్రహరి గోడ నిర్మాణం పనులు ప్రారంభం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పిప్పల్ పహాడ్ గ్రామంలోని స్కూల్ ప్రహరీ గోడకి సంబంధించి ఎం ఆర్ జి ఎస్ ఫ%శీ%డ్ 10 లక్షల వర్క్ ని ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి అరుణ్ కుమార్ మరియు గుడి చైర్మన్ తూర్పునూరు నరసింహ గౌడ్ మండల నాయకులు పులనగారి అశ్విని కుమార్ గౌడ్ గ్రామ సెక్రెటరీ గీత మరియు గ్రామ జిపిఓ కుమారస్వామి మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం25నవంబర్ 2025

HELPING HANDS CHARITABLE TRUST
సహాయం చేసే చేతులు
Reg. No : 38/2023

# -విద్యా దానం మహాదానం



-హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల మమత రత్నసింహారెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రెండవ రైల్వే గేట్ట్ నివాసం ఉంటున్నారు. అలాగే హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల మమత రత్నసిం హారెడ్డి గారు 2023 సంవ త్సరంలో ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్ ముఖ్యలక్ష్యాలు,విద్య,వైద్యం,పర్యావరణం, ఆరోగ్యం, పై అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.మరియు సహాయం చేసే చేతులు అనే నినాదంతో ఈ గద్వాల నియోజకవర్గానికి ఏమి చేస్తే బాగుంటుంది అనే ఉద్దేశంతో గద్వాల నియోజకవర్గంలో ఉండే ప్రతి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలకు 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం మెటీరియల్ సీనియర్ అధ్యాపకులతో తయారుచేసిన విలువైన వనరుగా విద్యార్థులకు అందిస్తున్న ఏకైక హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ గత మూడు సంవత్సరాల నుండి దాదాపుగా తయారుచేసిన మెటీరియల్ 4000 మంది విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ జోగులాంబ గద్వాల జిల్లా విద్యలో వెనకబడిన మన జిల్లాకు ఇటువంటి వారు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటు స్థాపనకు అభినందనలు తెలియజేశారు.



# విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించిన బీజేపీ మండల నాయకులు మరియు కార్యకర్తలు

చిల్పూర్( రిపోర్టర్. ప్రశాంత్) నవంబర్ 24/ వందేమాతరం గీతం 150ఏళ్ళు పురస్కరించుకుని ఈ రోజు చిల్పూర్ మండలంలో బిజెపి ఆద్వర్యంలో %ూా . ౧×+౧% స్కూల్ విద్యార్థులతో మానవహారం చేపట్టి ప్రజలతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది. ఈసందర్భంగా మండల అధ్యక్షులు గంటె ఉపేందర్ గారు మాట్లాడుతూ బంకీంచంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహొాద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్పూర్తిగా నిలిచిందని తెలిపారు.లక్షలాది మంది యువత ధేశ మాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించింది అని తెలిపారు.భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్పూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శ్రృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్పూర్తి వంత మైన రణనినాదం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు అందరిలో మరొాక సారి దేశభక్తి ని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈధేశంలో నివసిస్తున్న ప్రజలుగా మన యొక్క స్పూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరం గీతం ప్రతీ ఒక్కరూ విధిగా ఆలపించి స్వాతంత్ర్య సంగ్రామ మహొాద్యమంలో ధేశ మాత విముక్తి కోసం బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సంపత్ రెడ్డి గారు వెలిశాల శ్రీనివాస్ గారు %ాజ% మోర్చా అధ్యక్షులు కందుకూరి రజనీకర్ గారు దోరం శ్రీనివాస్ గారుపోలుబోయిన జోగులు గారు బిజెపి నాయకులు అనిల్ గారు తదితరులు పాల్గొన్నారు. బిజెపి %ాజ% మోర్చా అధ్యక్షులు కందుకూరి రజనీకర్ చిల్పూర్ మండలం జనగాం జిల్లా

# ఎరువులు అందక ఇబ్బందులకు గురవుతున్న రైతన్నలు



ప్రజా గుంతక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ ప్రశ్నించిన రైతులపై కర్రలతో దాడికి పాల్పడిన మాదినేని వీరభద్రం అనుచరులు బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలోని సొసైటీ ఆఫీస్ నందు రాజకీయ పార్టీల పోరు కొనసాగుతుంది. ఏ గ్రామంలో అయినా అన్ని రాజకీయ పార్టీలు ఉంటూనే ఉంటాయి. మొక్కజొన్న పంట సాగుకు కావలసిన ఎరువుల కోసం సొసైటీ ఆఫీస్ కి వెళ్ళిన రైతులకు సొసైటీ అధ్యక్షుడు మాదినేని వీరభద్రం సిపిఎం పార్టీ వ్యక్తులకే, రైతులకు ఎరువులు ఇస్తాను. మీరే అసలు ఏ పార్టీ అంటూ రైతులను అసభ్యకరంగా మాట్లాడుతూ అవమానిస్తున్నారని తెలిపారు. గోవిందాపురం ఎల్ గ్రామంలో రాజకీయ పార్టీల కక్ష తో సొసైటీ అధ్యక్షుడు మాదినేని వీరభద్రం వల్ల సామాన్య రైతులకు ఎరువులు ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తూ కక్ష సాధింపు చర్యలు చేస్తున్నాడని అన్నారు. ఇదేంటండి అని ప్రశ్నించిన రైతులపై సొసైటీ అధ్యక్షుడు మాదినేని వీరభద్రం తన అనుచరులతో ప్రశ్నించిన రైతులపై కర్రలతో దాడి చేపిస్తున్నారని తెలిపారు. జిల్లా,మండల అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు గోవిందాపురం( %ూా% )గ్రామ సొసైటీ తనిఖీలు జరిపి సొసైటీ అధ్యక్షుడు మాదినేని వీరభద్రం పై చర్యలు తీసుకొని సామాన్య రైతులకు ఎరువులు అందేలా చేయాలని కోరారు.



# ఎమ్మెల్యే చేతుల మీద ఇంద్రమ్మ చీరల పంపిణీ

ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 24మల్యాల మండల కేంద్రంలో ఘనంగా ఇంద్రమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారుల పాల్గొన్నారు

# మానేరు వాగు చెక్ డ్యామ్ ఘటనపై సమగ్ర విచారణ





ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజమ్మికుంట పట్టణంలోని తనుగుల శివారులో మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ దెబ్బతిన్న ఘటనపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. నవంబర్ 21 రాత్రి జరిగిన ఈ సంఘటనపై అనుమానాస్పద కోణాలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సంయుక్తంగా ఘటనా స్థలాన్ని పరిశీలించారు.ఈ దెబ్బతినడం సహజ నీటి ప్రవాహం ప్రభావమా? లేక ఎవరి ఉద్దేశపూర్వక చర్యవల్ల జరిగిందా? అన్న అంశాలను స్పష్టంచేసేందుకు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేశారు.హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్ రాజ్ బృందం, కరీంనగర్ క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ నిపుణులు రాజు, స్వర్ణజ్యోతి ఘటనా స్థలంలో శాస్త్రీయ ప్రమాణాలపై ఆధారాలు సేకరించారు. నమూనాలను విశ్లేషణకు పంపి కారణాలపై స్పష్టమైన నివేదిక త్వరలో రానున్నట్లు అధికారులు తెలిపారు.“విచారణలో ఎవరి నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక విధ్వంసం తేలినా కఠిన చర్యలు తప్పవు. ప్రజా ఆస్తుల రక్షణలో రాజీ లేదు” అని కలెక్టర్, సీపీ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, ఎస్సైలు శేఖర్ రెడ్డి, ఆవుల తిరుపతి, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం - రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## డిసిసి అధ్యక్షురాలును సన్మానించిన నిడిగొండ శ్రీనివాస్





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా నూతనంగా డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన లకావత్ ధన్వాంతి లక్ష్మీనారాయణ నీ కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. వారి నాయకత్వంలో జిల్లాలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు. పుట్ట నరసింహులు, కర్రె నరేష్, బోయినీ కొండ స్వామి తదితరులు పాల్గొన్నారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వంతి ,మాజీ ఎమ్మెల్యే జనగామ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకొని ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కట్కూర్ లో ఘనంగా జరిగింది .నిడిగొండ శ్రీనివాస్ కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టా నర్సింలు, మాజీ సర్పంచ్ ఏనుగుల ఓజన్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ చిలువేరు బిక్షపతి ,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుడుగులసతీష్ మాజీ వార్డు సభ్యులు పల్లపు మురళి, సీనియర్ నాయకులు మరోజు బుచ్చయ్య చారి యూత్ కాంగ్రెస్ నాయకులు నిడిగొండ శ్రీమణిచంద్ర ఇన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బుల్లి అజయ్ కుమార్ మరి కింది గణేష్ బొడ్డు వంశీ ముషిని అఖిల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుత్పత్తి కొమురయ్య శ్రీరాముల శ్రీధర్ గుడుగుల వేణు జవాన్ రమేష్ అదేవిధంగా మహిళ సంఘాల అధ్యక్షులు మూడు రోజు గోవిందమ్మ రెడ్డెం సిద్దేశ్వరి మహిళా సంఘాల సభ్యులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మాట మాట తప్పదు మడమ తిప్పదు అన్నారు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు అని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తూ ,సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ పేదల బడుగు బలహీన వర్గాలకు అప్పన్న హస్తము అందుకున్నది అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరెంటు బిల్లును 500 కే గ్యాస్సు, మహిళా సోదరీమణులకు ఈరోజు ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని నాణ్యమైన చీరలను ఇస్తూ తెలంగాణలోని చేనేత కార్మికులను అపనహస్తం అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.